ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
20
బుధవారం 30, ఆగస్టు 2017

# రూ.9.67 కోట్లు

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాకు నిధుల మంజూరు

మండల, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక


సెప్టెంబరు 5లోపు దరఖాస్తుల స్వీకరణ

యంత్ర పరికరాలు కేటాయింపులో రైతుమిత్ర సంఘాలకు ప్రాధాన్యం

ఎస్సీ, ఎస్టీలకు 95శాతం సబ్సిడీ



2



రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 7,033 యూనిట్ల కోసం ఇటీవల జిల్లాకు రూ.9.67 కోట్లు మంజూరు చేసింది. ఇందులో నర్సంపేట నియోజకవర్గానికి రూ.3.77కోట్లు, పరకాల నియోజక వర్గం పరిధిలోని ఆరు మండలాలకు రూ.3.68కోట్లు, వర్ధన్నపేట నియోజకవర్గంలోని మూడు మండలాలకు రూ.2.16కోట్లు కేటాయించింది. లబ్ధిదారులు సెప్టెంబరు 5లోగా వ్యవసాయశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీలకు 95శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు, రోటోవేటర్లు, పనిముట్లను పంపిణీ చేయనున్నారు. కాగా,యంత్రాల కేటాయింపులో రైతుమిత్ర సంఘాలకు ప్రాధాన్యమివ్వనున్నారు. రూ.లక్ష లోపు పరికరాల కోసం మండల స్థాయి కమిటీ, ఆపై విలువైన యంత్రాలను జిల్లా కమిటీ ఎంపిక చేసిన రైతులకు అందిస్తారు. జిల్లా కమిటీ కలెక్టర్ ఆధ్వర్యంలో జేడీఏ, డీఆర్డీఏ పీడీ, డ్వామా పీడీ, శాస్త్రవేత్త అభ్యుదయ, రైతు సభ్యులుగా ఉంటారన్నారు.

-నర్సంపేట

ములుగు రోడ్‌లోని కేఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



# ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

సెప్టెంబరు 1 నుంచి 9 వరకు గ్రామ సమైక్య సంఘాల ఏర్పాటు

రాష్ట్ర వ్యాప్తంగా 8200 యాదవ కుటుంబాలకు గొర్రెల పంపిణీ

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

టీఆర్ఎస్ పరకాల విస్తృత స్థాయి సమావేశం

3

# సీపీఎస్‌ను రద్దుచేయాలి..

సామూహిక సెలవు ఉద్యమానికి మద్దతు..

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి

20



# కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం

- మహిళలకు ఉపాధి అవకాశాలు..
- ఉత్పత్తుల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలి
- కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

2



# హలధారికి .. యంత్రాల సిరి

■ నర్సంపేట



☞ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

వ్యవసాయానికి ఊతం ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను అందించడానికి చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగానే వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాకు 7వేల 33 యూనిట్ల కోసం రూ.9.67కోట్లను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. నర్సంపేట నియోజకవర్గానికి రూ.3.77 కోట్లు, పరకాల నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలలకు రూ.3కోట్ల 68లక్షలు, వర్ధన్నపేట నియోజక వర్గంలోని రాయపర్తి, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలకుగాను ఈనెల 21న రూ.2కోట్ల 16లక్షలను సర్కారు మంజూరు చేసింది.

## మండల, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో..

చిన్న, సన్నకారు మహిళా రైతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలు అందించడంలో ప్రాధాన్యం ఉంటుంది. రూ.లక్షలోపు విలువైన పరికరాల కోసం మండలస్థాయి కమిటీకి దరఖాస్తు చేసుకున్న రైతులను ఎంపిక చేస్తారు. ఈ కమిటీలో వ్యవసాయశాఖ అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, సభ్యులుగా ఉంటారు.

యంత్ర పరికరాలు కావాల్సిన రైతులు వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకుంటే వారికి సబ్సిడీ పరికరాలను ప్రభుత్వం అందిస్తుంది. అలాగే రూ.లక్షకుపైగా విలువైన యంత్రాలను జిల్లా కమిటీ ఎంపిక చేసిన రైతులకు అందించడం జరుగుతుంది. జిల్లా కమిటీలో కలెక్టర్ ఆధ్వర్యంలో జేడీఏ, పీఆర్డీఏ పీడీ, డ్వామా పీడీ, శాస్త్రవేత్త అభ్యుదయ, రైతు సభ్యులుగా ఉంటారు. చిన్న, సన్నకారు మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు పరికరాల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. ఎకరం వ్యవసాయ భూమి కలిగి సేద్యం చేసుకునే రైతులు పనిముట్లు, యంత్ర పరికరాలు పొందడానికి అర్హులు. గతంలో రూ.లక్ష నుంచి రూ.లక్షకుపైగా సబ్సిడీ పొందిన రైతులకు 6ఏళ్ల వరకు ప్రభుత్వం నుంచి మళ్లీ పరికరాలు పొందడానికి అర్హత ఉండదు.

రూ.3వేల నుంచి రూ.లక్ష వరకు గతంలో లబ్ధి పొందిన రైతులకు మూడేళ్ల వరకు యంత్ర పరికరాలు తీసుకునే వీలుండదు. రూ.3వేలలోపు కంటే తక్కువ రాయితీ పొందిన రైతులు ఏటా రాయితీ యంత్ర పరికరాలు పొందడానికి అర్హులు. రూ.5లక్షలకు పైబడి రాయితీ కొరకు రైతు మిత్రసంఘాలు అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది.

## రైతుమిత్ర సంఘాలకు ప్రాధాన్యం..

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ట్రాక్టర్లు, రోటొవేటర్లు అందించడానికి రైతుమిత్ర సంఘాలకు ప్రాధాన్యం ఉంటుంది. రైతుమిత్ర సంఘం సభ్యులకు ట్రాక్టర్, రోటొవేటర్‌ను మంజూరు చేస్తారు. మండల కమిటీ ఆమోదించిన రైతుల జాబితాలను గ్రామపంచాయతీలు, తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ శాఖ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుంది. వ్యవసాయ పరికరాలు అవసరమున్న రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

ట్రాక్టర్‌కు వాడే పనిముట్లు కావాలనుకునే రైతులు 1బీ పహణీ, జిరాక్స్‌ను దరఖాస్తు ఫారాలకు జత చేయాల్సి ఉంటుంది. అలాగే ట్రాక్టర్లు, రోటొవేటర్లు కావాల్సిన రైతులు బ్యాంక్ లింకేజీ తప్పని సరిగా పొందాల్సి ఉంటుంది. వ్యవసాయ యాంత్రికరణ పథకంలో రూ.లక్ష వరకు రాయితీ పొందే లబ్ధిదారులను మండల కమిటీ రూ.లక్షకుపైగా రాయితీ పొందే లబ్ధిదారులను కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎంపిక చేయడం జరుగుతుంది.

## నర్సంపేట నియోజక వర్గానికి రూ.3.77కోట్ల కేటాయింపు..

నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, అందించడం కోసం ప్రభుత్వం రూ.3.77కోట్లను మంజూరు చేసింది. నర్సంపేట, చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలకు 65 పెద్దట్రాక్టర్ల యూనిట్ల కోసం రూ.2.59లక్షలు, చిన్న ట్రాక్టర్లు 3యూనిట్లకుగాను రూ.5.25లక్షలు, పత్తి కోసం కస్టమ్ ఏరింగ్ సెంటర్ మిషన్ యూనిట్‌కు రూ.5లక్షలు, వరి కోత యంత్రం యూనిట్‌కుగాను రూ.12.50లక్షలు, సస్యరక్షణ పరికరాలు 44యూనిట్లకుగాను రూ.1.98లక్షలు, పంట కోసిన అనంతరం ఉపయోగించే పరికరాల కోసం 3యూనిట్లకుగాను రూ.1.77లక్షలు, రోటొవేటర్లు 37యూనిట్లకుగాను రూ.5.44లక్షలు మంజూరైనట్లు నర్సంపేట ఏడీఏ శ్రీనివాసరావు తెలిపారు.

ఆరు మండలాలకు 2610టార్పాలిన్‌లకుగాను రూ.32.625లక్షలు, 32రోటొవేటర్ల యూనిట్లకుగాను రూ.48లక్షలు, 4పవర్ టెల్లర్ల యూనిట్లకు రూ.3లక్షలు, ఆరు సోలార్ సెట్లకుగాను రూ.3లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పరికరాల కోసం ఎస్సీ, ఎస్టీ, ఇతరులు వచ్చేనెల 5వరకు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు సూచించారు.



సమీక్ష సమావేశలో పాల్గొన్న బ్యాంకర్లు, అధికారులు

# కుటీర పరిశ్రమలతో మహిళలకు ఉపాధి

● ఉత్పత్తుల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించాలి

● కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**వరంగల్ రూరల్ :** మహిళలకు ఉపాధి కల్పించడానికి కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నర్సంపేట నగర పంచాయతీ పరిధిలోని 'శాంతి పట్టణ సమాఖ్య'సభ్యులకు కుటీర పరిశ్రమల ఏర్పాటుపై.. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై సంబంధిత శాఖలు, బ్యాంకర్లతో సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాశ్వత ఆదాయానికి ఉత్పాదిక రంగాల పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నర్సంపేట శాంతి పట్టణ సమాఖ్యకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకుగాను 100యూనిట్లను దశల వారీగా మంజూరు చేస్తామని తెలిపారు. ఈ మేరకు మహిళలు వారు నెలకొల్పదల్చిన పరిశ్రమపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు పల్లిపట్టి ఇవ్వనున్నామని.. ఈ మేరకు పల్లిపట్టి తయారీ యూనిట్‌ను.. అదేవిధంగా కారం, పసుపు, చాక్‌పీస్, క్లాత్ బ్యాగ్స్, పేపర్‌ప్లేట్స్, చెప్పుల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సహకార సంఘాలు చేసిన ఉత్పత్తులకు ప్రత్యేక జనరల్ స్టోర్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రమలను నెలకొల్పి లాభాలు గడించే విధంగా మహిళా సంఘాలు కృషి చేయాలని ఆయన తెలిపారు.

## కుటీర పరిశ్రమలతోనే ఉపాధి : పెద్ది

కుటీర పరిశ్రమల ఏర్పాటుతో వేలాది మంది మహిళలకు ఉపాధి లభించడంతోపాటు ప్రజలకు కల్తీలేని సరుకులు దొరుకుతాయని రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉత్పత్తుల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించాలని పిలుపునిచ్చారు. నర్సంపేట శాంతి పట్టణ సమాఖ్య సుమారు 8వేల మందిసభ్యులు ఉన్నారని.. నర్సంపేట మునిసిపాలిటీగా మారడంతో ఈజీఎస్ ద్వారా పనికల్పించలేక పోవడంతో వీరికి పని కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

పసుపు, కారం, కార్న్‌ఫ్లోర్, తదితర కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని మహిళా సంఘాలకు సూచించారు. ఇందుకు అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహిస్తామని పెద్ది తెలిపారు. ఈ సమావేశంలో నర్సంపేట మునిసిపల్ చైర్మన్ నాగిళ్ల వెంకటనారాయణ, పరిశ్రమల శాఖ జీఎం హరిప్రసాద్, పీఎంఈజీపీ రీజనల్ మేనేజర్ సంతోష్, నర్సంపేట నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జున స్వామి, శాంతి పట్టణ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల జాబితాలను ఇవ్వాలి : జేసీ

**వరంగల్ రూరల్ :** దీపం పథకం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు గ్యాస్ కనెన్షన్లుమంజూరయ్యాయని, అర్హులైన లబ్ధిదారుల జాబితాలను అందించాలని జేసీ ఎం.హరిత సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్‌ఏజెన్సీ, డిప్యూటీ తహసీల్దార్లతో సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు గ్యాస్ కనెన్షన్‌లేనివారు 70వేల మంది ఉన్నారని, తెల్ల రేషన్‌కార్డు కలిగిన వారికి సబ్సిడీ ద్వారా అందించే గ్యాస్‌కు దరఖాస్తులను కంప్యూటర్‌లో నమోదుచేసి పరిశీలించాలని ఆదేశించారు. దీపకం పథకానికి సంబంధించి ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. జిల్లాలోని 13ఏజెన్సీలు వారివారి పరిధిలో గ్రామాల్లో కలెక్షన్ లేని వినియోగదారుల దరఖాస్తులను పరిశీలన చేసి తనకు జాబితాను అందించాలన్నారు. ఈ సందర్భంగా జేసీ వివిధ ఏజెన్సీ, ఉప తహసీల్దార్లతో డాటా ఎంట్రీపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పీటర్, భారత్‌గ్యాస్ జిల్లా ఏజెన్సీ అధికారి ప్రదీప్‌రాథోడ్, హెచ్‌పీ గ్యాస్ జిల్లా ఏజెన్సీ అధికారి రాజ్‌కుమార్, ఇండియన్ గ్యాస్ జిల్లా ఏజెన్సీ అధికారి గోకుల్ కృష్ణ, వివిధ ఏజెన్సీ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## 'సాంకేతిక అధ్యయనంతోనే కొత్త ఆవిష్కరణలు'

**దామెర :** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక అంశాలపై అధ్యయనంతో కొత్త ఆవిష్కరణలకు రూపకల్పన జరుగుతుందని జిల్లా సైన్స్ ఆఫీసర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 'స్వచ్ఛ భారత్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర, ప్రామిసెస్, సవాళ్లు' అనే అంశంపై మండలస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా బి. మోహన్‌రావు, కె.శేషగిరిరావు వ్యవహరించారు. ఈ సెమినార్‌లో డిస్నీల్యాండ్ హైస్కూల్, వికాస్ హైస్కూల్, జడ్పీహెచ్‌ఎస్ పులుకుర్తి, జడ్పీహెచ్‌ఎస్ దామెర, జడ్పీహెచ్‌ఎస్ ల్యాదల్ల, జడ్పీహెచ్‌ఎస్ వెంకటాపూర్, జడ్పీహెచ్‌ఎస్ ఊరుగొండ తదితర స్కూళ్ల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా గైడ్ టీచర్స్ సైతం పాల్గొన్నారు. ఇందులో మొదటి స్థానం జడ్పీహెచ్‌ఎస్ దామెర స్కూల్‌కు చెందిన పి.కార్తీక్, రెండోస్థానం జడ్పీహెచ్‌ఎస్ వెంకటాపూర్ స్కూల్‌కు చెందిన యు.వంశీ కృష్ణ కైవసం చేసుకున్నారు.



విద్యార్థికి బహుమతిని అందజేస్తున్న జిల్లా సైన్స్ అధికారి కె.శ్రీనివాస్

## ఘనంగా పాపన్న జయంతి

**దుగ్గొండి :** మండలకేంద్రంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జరిపారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు రామగోని సుధాకర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రడం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు బైగాని మొగిలయ్య, ఆరెల్లి నరేందర్‌గౌడ్, ఏరుకొండ కొంరయ్య, కక్కెర్ల సాంబయ్య గౌడ్, చుక్క రమేశ్, మాదవులు, సదానందం, రవికుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## 'గుర్తింపు కార్డులు ఇవ్వాలి'

**దుగ్గొండి :** కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి, పంటరుణాలు ఇవ్వాలని మంగళవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు డీప్యూటీ తహసీల్దార్ పున్నం చందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రతీ కౌలు రైతుకు రుణం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోరబోయిన కుమారస్వామి, కృష్ణారెడ్డి, అక్కపెల్లి సుధాకర్ పాల్గొన్నారు.

## 'ధ్యాన్‌చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి'

**దామెర :** విద్యార్థులు హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు సూచించారు. ధ్యాన్‌చంద్‌ను పురస్కరించుకొని దామెర మండల శివారులోని ఎన్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు మొగిలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు స్వామిరావు, రజిత స్వామిరావు, కళింగరావు, నాగేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఉపాధ్యాయులు మొగిలి, శ్రీఖర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## నర్సక్కపల్లిలో కూలిన ఇల్లు

**పరకాల రూరల్ :** నర్సక్కపల్లికి చెందిన కోడపాక వెంకటమ్మకు చెందిన పెంకుటిల్లు వర్షతాకిడికి మంగళవారం నేలమట్టమైంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకువెంకటమ్మ ఇళ్లు గోడలునాని నేలమట్టమైంది. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## సంగెంలో ముగిసిన సైన్స్ సెమినార్

**సంగెం :** మండల కేంద్రంలో 'స్వచ్ఛ భారత్- శాస్త్ర సాంకేతిక రంగం- హామీలు సవాళ్లు' అనే అంశంపై మండలస్థాయిలో నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో విద్యార్థులు ప్రతిభ కనబర్చడం పట్ల ఎంఈవో బ్రహ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా బాలికల విద్యాలయానికి చెందిన కుసుమ శివాని, తిమ్మాపురం ఉన్నత పాఠశాలకు చెందిన సముద్రాల సుమలత జిల్లా సైన్స్ సెమినార్‌కు ఎంపిక అయ్యారని ఆయన వివరించారు.

# 'ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం'


సమావేశంలో పాల్గొన్న నాయకులు

**దామెర:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతోందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ములుగు రోడ్‌లోని కేఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో టీఆర్ఎస్ పరకాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కాంక్షతోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8200 యాదవ కుటుంబాలకు గొర్రెల పంపిణీ, 909 మందికి కల్యాణ లక్ష్మి పథకం కింద చెక్కుల పంపిణీ చేశారన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో పెన్షన్ల కోసం ప్రతీ నెల రూ. 50 కోట్ల నిధులు వెచ్చిస్తున్నారన్నారు. దీంతోపాటు సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు ఆయా గ్రామాల్లో గ్రామ సమైక్య సంఘాల ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారన్నారు. ఈ సంఘాల్లో 15 మంది సభ్యుల చొప్పున ఎన్నుకుంటారని, అందులో ఒకరిని సమన్వయకర్తగా ఎంపిక చేస్తారన్నారు. గ్రామస్థాయితో పాటు మండల, రాష్ట్ర స్థాయి సంఘాలను కూడా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. కార్యక్రమంలో ఏనుమాముల ఏఎంసీ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ బండి రజినీ కుమార్, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు పరకాల నియోజక వర్గంలోని దామెర, ఆత్మకూరు, సంగెం, గీసుగొండ, పరకాల మండలాల టీఆర్ఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెంలో శాకంబరీ ఉత్సవాలు


వినాయక విగ్రహానికి కూరగాయలతో అలంకరించిన దృశ్యం

**సంగెం :** మండల కేంద్రంలో ప్రతీ ఏటా నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణేష్ విగ్రహాన్ని శాకంబరీ (కూరగాయల)తో భారీ స్థాయిలో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అప్పె నాగార్జున శర్మ ప్రత్యేక పూజలు చేయడంతోపాటు అలంకరణ చేశారని విగ్రహ నిర్వాహకులు తెలిపారు. బుధవారం నుంచి విగ్రహం ముందు ప్రత్యేకంగా హోమాలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం విగ్రహం వద్ద దాతలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## 'కక్ష సాధింపు కోసమే అసత్యపు ఆరోపణలు'

**నెక్కొండ :** దళిత మహిళనైన తనపై కొంత మంది నాయకులు దళిత మహిళా వార్డు సభ్యురాలిని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ కందిక విక్టోరియా మాణిక్యం ఆవేదన వ్యక్తం చేశారు. తాను సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకోక ముందు ప్రత్యేకాధికారి చేసిన అవినీతిపై 14వ వార్డు సభ్యురాలు ఈదునూరి మాలతి ఫిర్యాదులు చేశారన్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపిన అనంతరం తనకు ఈ అవినీతితో ఎలాంటి సంబంధం లేదని తేల్చారని వివరించారు. ఇందుకు బాధ్యులైన నాటి ప్రత్యేకాధికారిని సస్పెండ్ చేశారని అన్నారు. ప్రతిపక్ష నాయకులతో కుమ్మక్కైన మాలతి ఆమె భర్త వెంకన్నతో కలిసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కలెక్టర్ ఎదుట ఆత్మహత్యకు పాల్పడుతానని డ్రామాలాడటం హస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. మాలతి తన భర్త వెంకన్న ప్రజలను మోసం చేస్తూ లక్షల రూపాయల డబ్బులను సంపాదించుతున్నారని ఆరోపించారు. పలు మార్లు డబ్బులు ఇవ్వాలంటూ వెంకన్న తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, అందుకు అంగీకరించకపోవడంతో ఇతర నాయకులతో కలసి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విక్టోరియా చెప్పారు.

## లారీ ఢీకొని ఒకరి మృతి

**ఆత్మకూరు:** మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఎండీ సిరాజ్(20) లారీ ఢీకొనడంతో మృతి చెందాడని ఎస్సై విఠల్ తెలిపారు. ములుగుకు చెందిన సిరాజ్ మూడేళ్ల క్రితం ఆత్మకూరుకు వచ్చి కుటుంబ సభ్యులతో జీవిస్తున్నాడు. స్వంత పనిపై తన ద్విచక్రవాహనంపై ములుగుకు వెళ్లి వస్తుండగా నీరుకుళ్ల క్రాస్ రోడ్ వద్ద లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. అతడి భార్య పాజీయా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## 'రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట'

**వడ్డేపల్లి:** రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం హన్మకొండ హంటర్‌రోడ్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ రైతు సంఘం కమిటీలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. గ్రామాల్లో పట్టాదారు పాస్ బుక్ కలిగి ఉన్న రైతు మాత్రమే గ్రామ రైతు సంఘం కమిటీలో పోటీ చేయడానికి అర్హుడని, ప్రతీ గ్రామం నుంచి 15 మంది రైతులు గ్రామ సమైక్య సంఘం సభ్యులుగా ఉంటారని స్పష్టం చేశారు. కమిటీల ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు మహిళా రైతులకు 30 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందన్నారు. ఎన్నికైన సభ్యులకు సెప్టెంబర్ 9 నుంచి 14 వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. సమావేశంలో వర్ధన్నపేట ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, జడ్పీటీసీ సారంగపాణి, కార్పొరేటర్‌లు జక్కుల వెంకటేశ్వర్లు, భిక్షపతి, యాదగిరి, బానోతు కల్పన, సిరంగి సునిల్‌కుమార్, గుగులోత్ రాజునాయక్, కాయిత సరోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**పరకాల:** పట్టణంలోని మల్లారెడ్డిపల్లి వీధికి చెందిన ఓ వివాహిత సోమవారం సాయంత్రం అదృశ్యమైంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మల్లారెడ్డిపల్లి వీధికి చెందిన ఆకుల సంధ్య భర్త రవీందర్‌కు మధ్య గొడవ జరగడంతో సోమవారం సాయంత్రం కూరగాయల మార్కెట్‌కు వెళ్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ దొరకక పోవడంతో భర్త ఆకుల రవీందర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో తన భార్య కనిపించడం లేదని మంగళవారం ఫిర్యాదు చేశాడు.

## నిరుద్యోగ ఎస్సీ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**వరంగల్ రూరల్:** జిల్లాలోని నిరుద్యోగ షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణలో టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మిషన్ ఎంబ్రాయిడరీలో మూడు నెలల పాటు రెసిడెన్షియల్ శిక్షణను ఇస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్ తెలిపారు. మడికొండ ప్రాంతం సమీపంలో గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో శిక్షణ ఇస్తామని ఈడీ పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన మహిళలు సెప్టెంబర్ 5న జరిగే ఇంటర్వ్యూలకు అర్హత గల సర్టిఫికేట్స్‌తో ఉదయం 10 గంటలకు మడికొండ దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రానికి హాజరు కావాలని కోరారు. 18సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు గల మహిళలు 5వ తరగతి ఉత్తీర్ణత గల సర్టిఫికేట్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు రూ.లక్షా 50వేలు మించకుండా, పట్టణ ప్రాంతంలో 2 లక్షలకు మించకుండా వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రాన్ని, తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు, విద్యా అర్హత, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రంతో పాటు 6 పాస్ ఫొటోలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. వివాహిత మహిళలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఇంటర్వ్యూ రోజునే 30 మందిని సెలక్ట్ చేసి శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం మహిళలకు రూ.10 వేల విలువ చేసే కుట్టు మిషన్ ఉచితంగా ఇస్తామన్నారు. ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## మినీ లోకం



ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!

## పిల్లలకు టీకాలు వేయించాలి

**నగర పంచాయతీ చైర్మన్ వెంకట్‌నారాయణగౌడ్**

**నర్సంపేట టౌన్ :** బాలబాలికలకు వారి తల్లిదం డ్రులు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేయించాలని నర్సం పేట నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణ గౌడ్, కమిషనర్ మల్లిఖార్జునస్వామి అన్నారు. పట్టణం లోని కూరగాయల మార్కెట్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలబాలికలకు వైద్య సిబ్బందిచే టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయిని నర్సయ్య, మండల శ్రీనివాస్, బండి ప్రవీణ్, శివ రాత్రిస్వామి, సునితతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై నాటు వేసి గ్రామస్థుల నిరసన


పంతులుపల్లెలో రోడ్డుపై నాటు వేస్తున్న గ్రామస్థులు

**నల్లబెల్లి :** మండలంలోని మామిండ్లవీర య్యపల్లెలోని అంతర్గతరోడ్డు బురదమయం కావడంతో పంచాయతీ పాలకులు పట్టిం చుకోకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం గ్రామస్థులు రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. జీపీ పరిధిలోని పంతులుపల్లెలో సర్పంచ్ ఎరుకల రవీందర్ ఇటీవల అంత గ్గత రోడ్డుపై ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధులతో మొరంకు బదులుగా వ్యవసాయ బావిలో తీసిన పూడిక మట్టిని పోశాడు. దీంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ మట్టి బుర దగా మారి గ్రామస్థులు నడువలేని పరిస్థితి ఏర్పడింది. ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు, వృద్ధులు జారిపడిపోతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఈవిషయమై సర్పంచ్‌కు విన్నవించుకున్నా పట్టించుకోకవడంతో నలు రోడ్డుపై ఉన్న బురదలో నాటు వేసి నిరసన తెలుపుతున్నామన్నారు.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సర్పం చ్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామం లో సీసీరోడ్డు నిర్మించాలని వారు కోరుతు న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల క మిటీ అధ్యక్షుడు మామిండ్ల చిన్నమోహన్‌రె డ్డి, మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, ఏడా కుల రవీందర్, ఆసం హేమలత, ఊట్కూరి పద్మ, కొత్తపెల్లి మల్లికాంబ, ఇంతల సరిత, విజయ, ఇందిర, ఆదిరెడ్డి, అనంతరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## బురదరోడ్డుపై ప్రజల ఇక్కట్లు


తిమ్మంపేటలో బురదమయంగా ఉన్న రేకంపల్లికి వెళ్లే రోడ్డు

**దుగ్గొండి :** బురద రోడ్డుపై ప్రజలు నడువ లేక అవస్థలు పడుతున్నారు. మండలంలోని తిమ్మంపేటలోని ఒడ్డెర కాలనీ నుంచి రేకంప ల్లికి వెళ్లే రహదారి ఇటీవల కురుస్తున్న వర్షా లతో బురదమయం కావడంతో ప్రజలు నడు వలేకపోతున్నారు. దీంతో రెండు ఊళ్ల మధ్య రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. అటుగా ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై పంట పొలాలకు ఎరువులు తీసుకెళ్లలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. గతంలో ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రజలు అవస్థలు పడుతుం డగా మండలంలోని స్థానిక పోలీసులు ట్రాక్ట ర్లతో రోడ్డుపై మొరం పోశారు. కానీ ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు మళ్లీ యథాస్థితికి చేరింది. దీంతో అటుగా వెళ్లే ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. అధికారులు, సీసీరోడ్డు నిర్మించాలని రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డుపై ప్రజలు కోరుతున్నారు.

## 'రైతాంగ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

**ఖానాపురం :** రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) పార్టీ జోనల్ కమిటీ కార్యదర్శి మోడెం మల్లేష్ అన్నారు. మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రజినికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ స్వామినాధన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, వ్యవసాయ మార్కెట్‌లో దళారీ వ్యవస్థను నిర్మూ లించి, పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను పంపిణీ చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్ర ఆనంద్, ఈరెల్లి రామ్ చందర్, రాంమూర్తి, రాజు, రామోజి, తదితరులు పాల్గొన్నారు.

## 'పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత'

**నెక్కొండ :** పరిశుభ్రతను ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ అన్నారు. నెక్కొండ హై స్కూల్‌లో 'స్వచ్ఛభారత్ - సైన్స్ టెక్నాల జీ'పై విద్యార్థులకు నిర్వహించిన అవగా హన సదస్సును మంగళవారం ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. బహిరంగ మల, మూత్ర విసర్జన నిర్మూలనకు ప్రజలు సహ కరించాలన్నారు. అలాగే తడి, పొడి చెత్తను గ్రామాల్లో కేటాయించిన చెత్త కుండీల్లో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రత్నమాల, ఇన్‌చార్జి హెచ్ఎం వాణి, రవికు మార్, రఘునాథ్‌రెడ్డి, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మాతృభాషను మరవొద్దు'


కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

**నర్సంపేట :** ప్రతీవి ద్యార్థి ఆంగ్లభాషపై పట్టుసాధించాలే తప్ప మాతృభాషను మరవొ ద్దని పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళా శాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళాశా లలో మాతృ భాషాదినో త్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో 6500 భాషల్లో 250 భాషలు అంతరించిపోయాయ న్నారు. మన మాతృభాష అయిన తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిల్లలకు చిరు ప్రాయంలోనే తెలుగుభాషపై మక్కువను పెంచాలన్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు మధుసూదన్, రాజేశ్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సోలార్ విద్యుత్‌ను వినియోగించాలి'

**నర్సంపేట :** సోలార్ విద్యుత్‌ను ప్రతీఒక్కరు వినియోగించుకోవాలని బిట్స్‌చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్నేపల్లి శివారు, బిట్స్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో సోలార్ ఎనర్జీపై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్ ఎనర్జీని సమర్థవంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ హరిహరన్, ఈఈఈ విభాగాధిపతి మల్లి ఖార్జునరెడ్డి, కోఆర్డినేటర్ శ్రీధర్, ఏవో సురేష్, మేనేజర్ యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీజేపై మండలాధ్యక్షుడి ఎన్నిక

**చెన్నారావుపేట :** తెలంగాణ జాగృతి యువత మండలాధ్యక్షుడిగా ఇస్లావత్ భద్రును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాగృతి యువత డివిజన్ అధ్యక్షుడు పెండెం రాజే శ్వర్ తెలిపారు. మంగళవారం అక్కల్ చెడలో నిర్వహించిన సమావేశంలో ఆయన నియమించినట్లు తెలిపారు.

## మండల సమాఖ్య కమిటీ ఎన్నిక

**నల్లబెల్లి :** మదర్ థెరిస్సా మండల సమాఖ్య కమిటీని మంగళవారం సమాఖ్య కార్యాలయంలో గోనె శ్రీదేవి అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా చీకటి మమత, ఉపాధ్యక్షురాలిగా పోలుదాసరి రాధిక, కార్యదర్శిగా సిద్ద లలిత, కోశాధికా రిగా నూటెంకి సుజాత, సహాయ కోశాధికా రిగా కనకం అనూష ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మురళీ ధర్, ఎంపీపీ బానోతు సారంగపాణి, సర్పం చ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టాల పంపిణీ

**చెన్నారావుపేట :** మండలంలోని లింగా పురంలో మంగళవారం రెవెన్యూ అధికా రులు అర్హులైన రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దా వర్ రషీద్, వీఆర్‌వో వికాస్, శ్రీధర్, తదిత రులు పాల్గొన్నారు.

## 'ధ్యాన్‌చంద్‌ను క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలి'

**నర్సంపేట :** హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్‌ను క్రీడాకారులు ఆదర్శంగా తీసుకొని క్రీడారంగంలో రాణించాలని ఎన్నై రాజువర్మ అన్నారు. ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని పురస్క రించుకొని నర్సంపేటలో డివిజన్ ఒలంపిక్ అసోసియేషన్ వ్యాయమ ఉపాధ్యాయుడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనం తరం ఎన్నై మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ ఎన్నో పథకాలు సాధించి భారతదేశ ప్రతిష్టను నలు దిశలా చాటి చెప్పారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేష న్ అధ్యక్షుడు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, సారంగపాణి, శ్రీశైలం, సునీల్, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో ఎస్సీ రుణ లబ్ధిదారుడి ఎంపిక

**దుగ్గొండి :** మండలంలోని లక్ష్మీపురంలో మంగళవారం డ్రా పద్ధతిలో ఎస్సీ రుణ లబ్ధి దారున్ని ఎంపిక చేశారు. గ్రామానికి మంజూరైన ఒక యూనిట్‌కు 54 మంది దరఖాస్తులు రావడంతో గ్రామసభ నిర్వ హించి అందరి ఏకాభిప్రాయంతో తాళ్లపల్లి అనిల్‌ను ఎంపిక చేసినట్లు సర్పంచ్ బొమ్మ గాని సుమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మంద శ్యాంసుందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో చైర్మన్‌కు వినతి

**నర్సంపేట టౌన్ :** నగర పంచాయతీలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న పారి శుధ్య, వాటర్, విద్యుత్, తదితర విభాగాలకు చెందిన కార్మికుల వేతనాలను పెంచాలని మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయ కులు మంగళవారం చైర్మన్ నాగెల్లి వెంకట్‌నా రాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌కేవీ జిల్లా ఇన్‌చార్జి గోనె యువరాజ్ మాట్లాడుతూ వరంగల్ కార్పొరేషన్‌లో ప్రత్యేక కౌన్సిల్ ద్వారా రూ.4వేలు పెంచిన విధంగానే నర్సంపేట కౌన్సిల్‌లో కూడా తీర్మాణం చేసి కాంట్రాక్టు వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ బండి ప్రవీణ్, వాసం కరుణసాంబయ్య, నాయకులు నల్లా భారతి, పాలడుగుల రమేష్, కొల్లూరి లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, సారయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

## అంగడి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

**నర్సంపేట :** అధ్వాన్నస్థితిలో అంగడి రోడ్డు శీర్షికన ఇటీవల ఆంధ్రజ్యోతి జిల్లా టాబ్లాయి డ్‌లో ప్రచురితమైన కథనానికి నగర పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిం చారు. 47.50లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, కమిషనర్ మల్లిఖర్జునస్వామి సూచనల మేరకు డీఈ కృష్ణలాల్, 19వవార్డు కౌన్సిలర్ మండల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఏఈ మానస, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సంపత్, పాల్వాయి రవి, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న అధికారులు

## మండల సమాఖ్యల నూతన కమిటీల ఎన్నిక

**రాయపర్తి** : స్వర్ణభారతి మండల సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మంగళవారం విలేకరులతో ఏపీఎం రమాదేవి తెలిపారు. అధ్యక్షురాలిగా కాట్రపెల్లికి చెందిన శోభారాణి, కార్యదర్శిగా రాయపర్తికి చెందిన రహీమున్నీసా, ఉపాధ్యక్షురాలిగా యాకలక్ష్మి, సహాయ కార్యదర్శిగా నాగలక్ష్మి ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

### వర్ధన్నపేట మండల సమాఖ్య నూతన కమిటీ

**వర్ధన్నపేట** : బృందావన మండలసమాఖ్య కమిటీని ఎన్నుకున్నట్లు ఐకేపీ ఏపీఎం వేణు తెలిపారు. అధ్యక్షురాలి గా ఎ.రజిత(కడారిగూడెం), కార్యదర్శిగా స్వరూప(రామవరం), కోశాధికారిగా స్వాతి(ఇల్లంద) ఎన్నుకున్నట్లు తెలిపారు.

# పాఠశాలల్లో ఉత్సాహంగా 'నేషనల్ సైన్స్ కాంగ్రెస్'


నర్సంపేటలో బహుమతిని అందజేస్తున్న ఎంఈవో


ఖానాపురంలో బహుమతిని అందజేస్తున్న ఎంఈవో


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**నర్సంపేట** : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 'నేషనల్ సైన్స్ కాంగ్రెస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వచ్ఛభారత్‌పై నిర్వహించిన పరీక్షల్లో ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాల, బిట్స్‌లోని ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. ఎంఈవో సారయ్య, విజ్‌డమ్ పాఠశాల కరస్పాండెంట్ జావెద్, జహంగీర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...**

**ఖానాపురం** : మండలంలోని బుధరావుపేట పాఠశాలలో 11 పాఠశాలకు చెందిన విద్యార్థులకు సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్షల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని నిఖిత ప్రథమస్థానం, రెండవస్థానం ఖానాపురం హైస్కూల్ విద్యార్థి కుమారస్వామికి హెచ్‌ఎం శ్రీలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈవో పూర్ణచందర్‌రావు బహుమతులను అందజేశారు. ఉదయభాస్కర్, పూర్ణసుహాసిని, పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

**దుగ్గొండి** : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ప్రతిభా పోటీలను నిర్వహించారు. 'స్వచ్ఛభారత్, సాంకేతిక శాస్త్రీయ విచారణ' అంశంపై సైన్స్ సెమినార్ నిర్వహించారు. మల్లంపల్లి పాఠశాల విద్యార్థి జీ.నవనీత్, దుగ్గొండి హైస్కూల్ విద్యార్థి ఎండి.యాస్మీన్ ప్రతిభ చాటి జిల్లాస్థాయి సెమినార్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈవో ప్రశాంత్, జిల్లా ఫిజికల్‌సైన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్, సుధీర్‌బాబు, రమేశ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి అభినందించారు. విద్యార్థులు సెప్టెంబరు 13న జిల్లాస్థాయి సెమినార్‌లో పాల్గొంటారని ఎంఈవో ప్రశాంత్ తెలిపారు.

**చెన్నారావుపేటలో...**

**చెన్నారావుపేట** : మండలకేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థులకు మండలస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. విద్యార్థులకు స్వచ్ఛ భారత్, సైన్స్ టెక్నాలజీపై పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈవో ఫర్వేజ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కుమారస్వామి, సీఆర్‌పీలు సంపత్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరిలో...**

**పర్వతగిరి** : మండలకేంద్రంలోని హైస్కూల్‌లో 'స్వచ్ఛభారత్ సైన్స్ అండ్ టెక్నాలజీ-అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై వివిధ పాఠశాలల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. విద్యార్థులు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి నవీన్‌కుమార్, గైడ్‌టీచర్ రమేష్, సాంఘీకసంక్షేమ గురుకుల విద్యార్థిని భార్గవి, గైడ్‌టీచర్ సంధ్య జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఎంఈవో అజాముద్దీన్, పద్మ, వేణు, హెచ్‌ఎం మహదేవ్ విద్యార్థులను అభినందించారు.

**వర్ధన్నపేటలో...**

**వర్ధన్నపేట** : ఎమ్మార్సీలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛభారత్ విజ్ఞాన సాంకేతిక శాస్త్రీయ విచారణ, హామీలు, సవాళ్లు అనే అంశాలపై మండలస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో కట్ర్యాలకు చెందిన ఎం.కల్యాణి ప్రథమ, వర్ధన్నపేట శివాణి పాఠశాలకు చెందిన పి.అంకిత ద్వితీయస్థానంలో నిలిచారు. వీరు జిల్లాస్థాయి సైన్స్‌సెమినార్‌లో పాల్గొననున్నారు. ఎంఈవో సోమయ్య, ఉపాధ్యాయులు ఆర్.భాస్కర్‌రావు, పి.సురేష్ వ్యవహరించారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**వర్ధన్నపేట** : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కట్ర్యాల, ఉప్పరపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, యోగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గతంలో జాతీయ పోటీల్లో పాల్గొన్న పూర్వపు విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు భిక్షపతి, యోగా కోచ్ కమలాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించిన క్రీడాకారులను హెచ్‌ఎం రమాకుమారి, ఉపాధ్యాయులు సన్మానించారు.

**రాయపర్తిలో...**

**రాయపర్తి** : మండలంలోని కొండూరు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ జయంతిని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు హెచ్‌ఎం సత్యనారాయణ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఈటీ పాషా, సీఆర్పీ ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక స్థల పరిశీలన

**రాయపర్తి** : మండలంలోని కొత్తూరులో శ్మశాన వాటిక కోసం మంగళవారం తహసీల్దార్ రాంమూర్తి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుల్తాన్ సారయ్య, ఎంపీటీసీ రజితరవీందర్, ఆర్ఐ, వీఆర్వో, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే అరూరి


సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేష్

**వర్ధన్నపేట** : సాగునీరు, పంట పెట్టుబడి, నిరంతర విద్యుత్ ఈ మూడింటిని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం హన్మకొండ హంటర్‌రోడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కృష్ణ, గోదావరి నదుల నీటిని సద్వినియోగం చేసుకుని బీడుభూములను పచ్చని మాగాణులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతీ వ్యవసాయ క్లస్టర్‌కు రూ.15 లక్షలతో కార్యాలయాలు నిర్మించడానికి స్థలాలు సేకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కమిటీల్లో స్వచ్ఛందంగా పనిచేసే వారిని నియమించే విధంగా చూడడానికి ప్రతీ ఒక్కరు సహకరించి చేయూతనివ్వాలని కోరారు.

**స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకం**

సమాజ అభివృద్ధితోపాటు కుటుంబ అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఎమ్మెల్యే రమేష్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మండల సమావేశ హాల్‌లో బృందావన మండల సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీ రవీందర్‌రావు, జడ్పీటీసీ సారంగపాణి, ఇల్లంద ఏఎంసీ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం వేణు, సర్పంచ్ స్వరూప, ఎంపీటీసీలు రాజమణి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎర్రబెల్లి

**రాయపర్తి** : మండలంలోని గట్టికల్‌కు చెందిన బాధిత కుటుంబంలో భూక్యా దేవేందర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండలకేంద్రంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జీనుగు అనిమిరెడ్డి, సర్పంచ్ ఉస్మాన్, సురేందర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ నయీం, రంగు కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో కలుపుతీయడానికి వెళ్లి మహిళ మృతి

**నర్సంపేట టౌన్ :** మండలంలోని మహేశ్వరంలో మంగళవారం పొలంలో కలుపు తీయడానికి వెళ్లిన మహిళ అక్కడే మృతి చెందింది. మహేశ్వరంకు చెందిన బోళ్ల మల్లమ్మ (32) ఐలయ్య దంపతులు తమ భూమిలో వరి పంట వేశారు. మంగళవారం ఉదయం పొలంలో కలుపు తీయడానకి మల్లమ్మ వెళ్లింది. సాయంత్రం వరకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి వెతకడంతో మల్లమ్మ మృతి చెంది ఉంది. పాము కాటుతో మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. ఈవిషయంపై పోలీసులకు ఏలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. మల్లమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆందోళనలు

**నెక్కొండ** : ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ విశ్వనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రమౌళి, మండల అధ్యక్షుడు సంపత్, భాస్కర్‌రెడ్డి, రఘు, రాజు, యాకయ్య పాల్గొన్నారు.

**నర్సంపేట టౌన్‌లో...**

**నర్సంపేట టౌన్** : సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళనకు తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్‌ల సంఘం మద్దతుగా నర్సంపేటలో మంగళవారం జరిగిన సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.రవీందర్ మాట్లాడారు. నేడు వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**చెన్నారావుపేటలో...**

**చెన్నారావుపేట** : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మండలకేంద్రంలో ఉపాధ్యాయులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెప్సా మండల అధ్యక్షుడు శీలం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి నీలం రమేష్ మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టుకొని జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవిచందర్, రాజు, స్వామి, దయాకర్, మల్లారెడ్డి, కృష్ణాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'గణేశ్ నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలి'

**నెక్కొండ** : గణేశ్ నిమజ్జనంలో ఎలాంటి అపశ్రుతులు జరుగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ మురళీధర్ సూచించారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులను పోలీసు అధికారులతో ఆయన పరిశీలించారు. నిమజ్జనం చేసే ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యాన్ని పంచాయతీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్సై మిథున్ పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

**దుగ్గొండి** : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం చేసే చెరువులను సీఐ బోనాల కిషన్, ఎస్సై భాస్కర్‌రెడ్డి పరిశీలించి ఆయా గ్రామాల సర్పంచ్‌లకు సూచనలు చేశారు. సీఐ కిషన్ మాట్లాడుతూ జీపీ సిబ్బంది చెరువుల వద్ద ఉండి విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు.

## జాగృతి యువత నియోజకవర్గ కోకన్వీనర్‌గా రవికుమార్

**పర్వతగిరి** : తెలంగాణ జాగృతి యువత నియోజకవర్గ కోకన్వీనర్‌గా మండలంలోని గోపనపెల్లికి చెందిన బోయిని రవికుమార్ మంగళవారం నియామకమయ్యారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జాగృతి కార్యక్రమాలను ముందుండి నడిపిస్తానన్నారు.

## 'స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి'

**వరంగల్ రూరల్:** కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ, కేంద్ర పాఠశాల విద్యా సంచాలకులతో పాటు ప్రభుత్వ ఆదేశానుసారంగా సెప్టెంబర్ 1, 4, 6, 7, 8, 12, 13, 14, 15 తేదీల్లో జిల్లాలో నిర్వహించే స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలలు బాధ్యతగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## తెలంగాణ జాగృతి యువత అధ్యక్షుడిగా గోవర్ధన్

**సంగెం:** తెలంగాణ జాగృతి యువత విభాగం మండల శాఖ అధ్యక్షుడిగా కుంటుపల్లికి చెందిన ఎనబోతుల గోవర్ధన్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సోల్తి కిశోర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఈ ఉత్తర్వులను గోవర్ధన్ అందుకున్న అనంతరం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన యువత రాష్ట్ర అధ్యక్షుడు కోరబోయిన విజయ్, జిల్లా అధ్యక్షురాలు నళిని, అర్బన్ జిల్లా అధ్యక్షుడు యార బాలకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి జున్న రాజుతో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

## నగరపంచాయతీలో నేడు సమీక్ష సమావేశం

**పరకాల:** పట్టణంలోని నగరపంచాయతీ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని నగరపంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు గణపతి నవరాత్రి ఉత్సవాల నిమజ్జన కార్యక్రమం, సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవ నిర్వహణ తగిన ఏర్పాట్లపై సమావేశం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి కౌన్సిల్ సభ్యులు హాజరుకావాలని అన్నారు.

## గుడుంబా తయారీదారుల బైండోవర్

**పరకాల :** పరకాల ఎక్సైజ్ పరిధిలోని శాయంపేట, పరకాల మండలాలకు చెందిన 22మందిని ఎక్సైజ్ అధికారులు తహసీల్దార్ హరికృష్ణ ఎదుట మంగళవారం బైండోవర్ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రమేష్, సిబ్బంది సారయ్య, బాలకృష్ణ, పాల్గొన్నారు.

### పర్వతగిరిలో..

**పర్వతగిరి:** మండలంలోని మంగళవారం పెద్దతండా,తంగళ్లమిట్టతండా, మూడెత్తులతండాలో దాడులు నిర్వహించి గుడుంబా తయారీదారులను తహసీల్దార్ విజయలక్ష్మి ఎదుట బైండోవర్ చేశామని ఎక్సైజ్ ఎస్సై జయశ్రీ అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తండాకు చెందిన దేవ్లా, రవిని రెవెన్యూ కార్యాలయంలో బైండోవర్ చేశామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మాధవరెడ్డి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో రైతు మృతి

**వర్ధన్నపేట:** పాముకాటుతో రైతు మృతిచెందిన సంఘటన మంగళవారం ల్యాబర్తి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం బొల్లం చిన్నకొమురయ్య (62) బావి వద్ద పాముకాటు వేసింది. చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు.

## రూ. 55 వేల సెల్‌ఫోన్‌ల రికవరీ

**పరకాల:** దొంగిలించిన రూ. 55వేల విలువగల సెల్‌ఫోన్‌లను రికవరీ చేశామని పరకాల ఏసీపీ సుధీంద్ర అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సుధీంద్ర మాట్లాడుతూ నవంబర్ 25- 2016న భూపాలపల్లి జిల్లా ములుగు గణపురం మైలారానికి చెందిన ఆకుల సాంబ పట్టణంలోని వెంకటేశ్వర మొబైల్ షాపులో నాలుగు సెల్‌ఫోన్‌లను దొంగిలించాడని అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్‌లో అనుమానస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నేరం ఒప్పుకోవడంతో పాటు సెల్‌ఫోన్‌లను అప్పగించాడన్నారు. కార్యక్రమంలో సీఐ జాన్ నర్సింహులు, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

## బీమల్ల సారయ్యకు గురుదేవోభవ రాష్ట్ర అవార్డు



**వడ్డేపల్లి:** వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలంలోని తెట్టెకుంట తండా ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా, ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న బీమల్ల సారయ్య గురుదేవోభవ రాష్ట్ర అవార్డుకు ఎంపికయ్యారు. ప్రతీ సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ, విద్యారంగాల్లో ఉత్తమ, విశిష్ట సేవలను అందించిన గురువులకు వారి సేవలను గుర్తిస్తూ అవార్డులతో సన్మానిస్తారు. విశాఖపట్నంలోని మదర్ థెరిస్సా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో తెలంగాణ రాష్ట్ర గురుదేవోభవ రాష్ట్రస్థాయి అవార్డులను నెలకొల్పింది. కాగా, అవార్డుకు ఎంపికైన సారయ్యకు సెప్టెంబర్ 5న హైదరాబాద్ నాంపెల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కళాక్షేత్రంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి బట్టాజార్జి చేతులమీదుగా ప్రదానం చేస్తారని అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు.

### మార్కెట్ ధరలు (29-08-2017)
### కూరగాయల ధరలు (10 కిలోలకు)

| బియ్యం (100 కిలోలు) | కనిష్ట | గరిష్ట |
|---|---|---|
| విజయమసూరి కొత్తవి | 4000 | 4300 |
| దొడ్డుబియ్యం | 1900 | 2500 |
| **పప్పులు క్వింటాల్‌కు** | | |
| కంది పప్పు | 4900 | 6000 |
| పెసరపప్పు | 5800 | 6800 |
| మైసూర్‌పప్పు | 4900 | 5500 |
| శనిగపప్పు | 6000 | 7300 |
| చక్కెర | 1920 | 2100 |
| ఉల్లిగడ్డలు | 800 | 900 |
| **మిర్చి** | | |
| తేజ | 2000 | 5000 |
| వండర్‌హాట్ | 1000 | 2000 |
| మిర్చి (తాలు) | 500 | 1000 |
| పసుపు (కాడి) | 6025 | 7025 |

## సినిమాలు


● పరకాల

జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : లై
నటరాజ్ : నక్షత్రం

● నర్సంపేట

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి
జయశ్రీ : ఫిదా
అరవింద : జయ జానకీ నాయక


## దినఫలాలు



**అదృష్టసంఖ్యలు : 3, 5**



**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



**మిథునరాశి: (మే21-జూన్21):** ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధా లు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉం టుంది.చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.




**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## సిగ్నల్ లోపంతో నిలిచిన మణుగూరు

**కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) :** జిల్లాలోని కేసముద్రం-తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ల మధ్య మంగళవారం కాజీపేట నుంచి మణుగూరుకు వెళ్లే మణుగూరు ప్యాసింజర్ సిగ్నల్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో అర్ధగంటకు పైగా నిలిచిపోయింది. సిబ్బంది సిగ్నలింగ్‌కు మరమ్మతులు నిర్వహించడంతో రైలు యథావిధిగా కదిలి వెళ్లినట్లు ప్రయాణికులు తెలిపారు.

## వ్యాగన్ లింక్ తెగి నిలిచిన గూడ్స్ రైలు

**గార్ల(మహబూబాబాద్ జిల్లా) :** గూడ్స్ రైలు వ్యాగన్ లింక్(డబ్బాల నడుమ లింక్) తెగిపోవడంతో సుమారు అర్ధగంట సేపు నిలిచిన సంఘటన మంగళవారం గార్ల రైల్వే బ్రిడ్జిపై జరిగింది. ఖాజీపేట నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న గూడ్స్ రైలు గార్ల సమీపంలో పాకాల బ్రిడ్జిపైకి రాగానే వ్యాగన్ మధ్య లింక్ తెగిపోయింది. దీంతో గూడ్స్ రైలు సగం వ్యాగన్లు బ్రిడ్జిపై నిలిచిపోయాయి. అప్రమత్తమైన గార్డు వెంటనే వాకీటాకీతో డ్రైవర్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే రైలును నిలిపివేశాడు. సిబ్బంది మరమ్మతు చేసిన అనంతరం రైలును పంపించారు. దీంతో పుష్‌పుల్ ప్యాసింజర్, కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అర్ధగంటకు పైగా ఆలస్యంగా నడిచాయి.

## మేడారంలో పర్యటించిన పోలీసులు


మేడారం పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసులు

**మేడారం (జయశంకర్ జిల్లా) :** తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో వచ్చే ఏడాది జరగబోయే సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఏర్పాట్లలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసుఅధికారులు మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు రోడ్డు మ్యాప్, వీఐపీల భద్రత, పోలీసు ఉన్నతాధికారుల వసతిపై సమీక్షించారు. అదేవిధంగా నార్లాపూర్, కొత్తూరు, కాల్వపల్లి, కన్నెపల్లి, రెడ్డిగూడెం, ఎల్బాకలలో రోడ్లు, వాహనాల పార్కింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు దక్షిణామూర్తి, కేఆర్కే.ప్రసాద్, సీఐలు బాలాజీ, రఘుచందర్, శంకర్‌రెడ్డి, వేణు, రమేష్, మోహన్, ఏఆర్ఐ సతీష్‌కుమార్, ఎస్‌బీ సీఐ సతీష్‌కుమార్, ఎంటీవో సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు

● రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ● త్వరలోనే నియోజకవర్గానికి వస్తానని స్పష్టీకరణ


మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం సమర్పించి పరిస్థితిని వివరిస్తున్న ప్రహ్లాద్

**ములుగు(జయశంకర్ జిల్లా) :** ములుగు నియోజకవర్గంలోని పొలాలనుగోదావరి జలాలతో తడిపి సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు హామీ ఇచ్చారు. మధ్య, చిన్నతరహా సాగునీటి వనరులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ఆయామండలాలకు చెందిన సుమారు 500మంది రైతులు మంగళవారం మహబూబాబాద్ ఎంపీ అజ్మీరాసీతారాం నాయక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ నియోజవర్గఇన్‌చార్జి అజ్మీరా ప్రహ్లాద్ నేతృత్వంలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్‌రావును కలిసి సాగునీటి కష్టాలను ఏకరువు పెట్టి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ తలాపున గోదావరి పారుతున్నా ములుగు నియోజకవర్గానికి నీరివ్వకపోవడం సరికాదన్నారు. ప్రతీ మండలానికి నీరు తరలించేలా అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ములుగు నియోజకవర్గంలో అవసరమైనన్ని ఎత్తిపోతల పథకాలు మంజూరు చేస్తానన్నారు. గౌరారం, కప్ప వాగుతో పాటు బూటారం, పాలవాగులపై చెక్‌డ్యాంలు నిర్మిస్తామని, లక్నవరం, మల్లూరు ప్రాజెక్టు, చక్రవర్తి మాటు, నల్లకుంట, లోకం చెరువులను ఆధునీకరిస్తామని చెప్పారు. పూర్తి స్థాయి నివేదికలను తెప్పించుకొని పరిశీలించి త్వరలోనే మంత్రి చందూలాల్‌తో నియోజకవర్గంలో పర్యటిస్తానని హరీష్‌రావు తెలిపారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన తర్వాత ఆయన సూచన మేరకు రైతులు జలసౌధకు వెళ్లారు. అక్కడ మైనర్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ శ్యాంసుందర్‌తో భేటీ అయ్యారు. మండలానికి పది మంది చొప్పున రైతులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన అక్కడి సాగునీటి వనరుల పరిస్థితి, రైతులు చెప్పిన సమస్యలను రికార్డు చేసుకున్నారు.

### ములుగుకు మంచి రోజులు : ఎంపీ

ములుగు నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరి మంచి రోజులు రానున్నాయని ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. మంత్రి హరీష్‌రావును కలిసిన తర్వాత ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. దేవాదుల పైప్‌లైన్ ద్వారా ఇప్పటికే వెంకటాపురం మండలంలోని 30 చెరువులను నింపేందుకు ప్రణాళిక సిద్ధమైందని చెప్పారు.



క్యాంపస్‌లో మహిళా హాస్టల్‌ను పరిశీలిస్తున్న న్యాక్ బృందం కన్వీనర్ గౌతం, కంప్యూటర్ సైన్స్ విభాగం వద్ద న్యాక్ బృందం, అధ్యాపకులు

# మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

● తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ఆరా ● కేయూలో రెండో రోజు న్యాక్ ప్రతినిధుల పర్యటన ● నేటితో ముగియనున్న పరిశీలన

**కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్) :** నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం కాకతీయ యూనివర్సిటీలో రెండో రోజైన మంగళవారం తమ పర్యటనను కొనసాగించింది. న్యాక్ బృందానికి నేతృత్వం వహిస్తున్న ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతం వర్సిటీలోని అన్ని విభాగాలను సందర్శించారు. న్యాక్ ప్రతినిధులు గౌతం సన్యాల్, కన్హయ్య అహుజ, ఏవీ సింగ్ మద్నావత్, సీహెచ్‌పీ పాండే, సంజీవ్‌పురి, వైకే గుప్తా రెండు బృందాలుగా విడిపోయి క్షేత్ర స్థాయిలో పర్యటన సాగించారు. రసాయన శాస్త్ర విభాగం, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ విభాగాలతో పాటు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, స్పోర్ట్స్ విభాగం, హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ సెల్, బీసీ విభాగాలను పరిశీలించారు. ప్రతీ విభాగంలో బోధన విధానాలు, మౌళిక వసతులపై పరిశీలన చేశారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల కిషన్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధిని వివరించారు.ఫ్యాకల్టీ, ల్యాబ్స్, సౌకర్యాలు, ప్లేస్‌మెంట్ వివరాలను నివేదించారు. అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టర్ రమాదేవి కంప్యూటర్ సైన్స్ విభాగం అభివృద్ధిని నివేదించారు.ఇంగ్లీష్ విభాగంలోనూ వివరాలను సేకరించారు. వీటితో పాటు పరిపాలన, అకడమిక్, అకౌంట్స్, యూజీసీ, సీడీసీ, అకడమిక్ అఫైర్స్, పరీక్షల నియంత్రణాధికారుల కార్యాలయాలను పరిశీలించి పనితీరును తెలుసుకున్నారు.

న్యాక్ కమిటీకి నేతృత్వం వహిస్తున్న ఎన్‌సీ గౌతం అంబేద్కర్ హాస్టల్‌ను స్వయంగా పరిశీలించారు. మొదటి గేటు వద్ద ఉండే మహిళా హాస్టల్స్‌ను కలియ తిరిగారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను నోట్ చేసుకుని సమస్యలను తెలుసుకున్నారు. భోజనం నాణ్యత మొదలుకుని పనితీరు, మాట తీరు వరకు అన్ని అంశాలను సేకరించారు.

### టాయిలెట్స్‌పై ప్రత్యేక దృష్టి..

న్యాక్ బృందం సభ్యులు తమ పర్యటనలో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయా డిపార్ట్‌మెంట్లకు వెళ్లినప్పుడు అధ్యాపకులు, విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్స్ ఎక్కడ ఉన్నాయని అడిగి మరీ పరిశీలించారు. బృందంలోని ఓ అధికారి మొత్తం ఇదే పనిమీద ఉన్నట్టుగా కనిపించింది. వివరాలు సేకరించి బయటకు వెళ్లే సమయంలో తనకు టాయిలెట్‌కు వెళ్లే అవసరం ఉన్నట్టుగా భ్రమింపచేస్తూ... 'టాయిలెట్స్ ఎక్కడ..?' అని అడిగి లోపలికి వెళ్లి వాటిని పరిశీలించారు. విద్యార్థులు ఉండే గదులు, పరిసరాలను పరిశీలించి నోట్ చేసుకున్నారు.

సోమ, మంగళవారాల్లో న్యాక్ ప్రతినిధులు క్యాంపస్‌లో పర్యటించడం ద్వారా అన్ని డిపార్టుమెంట్‌లు, హాస్టల్స్, కార్యాలయాల పరిశీలనను పూర్తిచేశారు. తాము సేకరించిన సమాచారం ఆధారంగా బుధవారం రిపోర్టు తయారు చేస్తారు. మధ్యాహ్నం తర్వాత సెనెట్ హాల్‌లో వైస్ చాన్సలర్ ఆర్.సాయన్న, రిజిస్ట్రార్ కె.పురుషోత్తం, ఇతర అధికారులతో సమాలోచనలు చేస్తారు. తమ దృష్టికి వచ్చిన అంశాలపై చర్చిస్తారు. అనంతరం కేయూ అధికారులు కమిటీకి ఎగ్జిట్ సమావేశం ఏర్పాటు చేస్తారు. దీంతో న్యాక్ పర్యటన పూర్తవుతుంది. కాగా, న్యాక్ ప్రతినిధులు తమ రిపోర్టును కేంద్ర డైరెక్టర్ కార్యాలయానికి సమర్పించిన తర్వాత నెల, రెండు నెలల్లో కేయూకు గ్రేడ్ ప్రకటించే అవకాశం ఉంది.

## పది రోజుల్లో కాళేశ్వరాలయ అభివృద్ధి పనులకు టెండర్లు : సీఎం

**కాళేశ్వరం(జయశంకర్ జిల్లా) :** మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం అధికారులతో కాళేశ్వరం ఆలయం అభివృద్ధిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గతేడాది రూ.25కోట్ల నిధులు మంజూరు చేయడంతో వాటికి సంబంధించిన పనులపై సమావేశం నిర్వహించారు. 14 పనులకు ఎస్టిమేట్లు పూర్తయినట్లు అధికారులు వెల్లడించగా పది రోజుల్లో టెండర్లు పిలిచి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఐకే రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కాళేశ్వరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏఎస్పీ ఎదుట ఇద్దరు మావోల లొంగుబాటు

**ఏటూరునాగారం రూరల్ (జయశంకర్ జిల్లా) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే ఎదుట మంగళవారం లొంగిపోయారు. ఏటూరునాగారంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా సింగంపల్లి గ్రామానికి చెందిన పోడియం లక్కు 2011 సంవత్సరంలో ఊసూర్ కమాండర్ సోముడు ఆధ్వర్యంలో సీపీఐ (మావోయిస్టు పార్టీ)లో మిలీషియా సభ్యుడిగా చేరాడన్నారు. ఆ తర్వాత లక్కు 2014లో మిలీషియా ప్లటూన్‌సెక్షన్ కమాండర్‌గా ఎదిగి 2016 నుంచి ఊసూర్ కమాండర్ రమేష్ ఆధ్వర్యంలో పనిచేశారని అన్నారు. 2013లో సింగం వద్ద అంబుష్, 2016లో తావూర్‌గూడెం దగ్గర పోలీసులపై ఎదురుకాల్పులు, 2016 సెప్టెంబర్‌లో తుమ్మిరేని వద్ద ఎదురుకాల్పులు, 2017 జూన్‌లో పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో సోడి భీమను హత్య చేసిన సంఘటనలో లక్కు ప్రధాన నిందితుడని ఏఎస్పీ తెలిపారు. అలాగే బీజాపూర్ జిల్లా సింగంపల్లి గ్రామానికి చెందిన సోడి లక్ష్మి ఆరవ తరగతి చదువుకునే రోజుల్లో విప్లవ పాటలు, సాహిత్యానికి ఆకర్షితురాలై 2016లో ఊసూర్ దళ కమాండర్ రమేష్ ఆధ్వర్యంలో మావోయిస్టు మిలీషియా సభ్యురాలిగా చేరిందని తెలిపారు. 2016సెప్టెంబర్‌లో తుమ్మిరేని వద్ద పోలీసులపై ఎదురుకాల్పులు, 2017 జూన్‌లో సోడి భీమ హత్య సంఘటనలో నిందితురాలని చెప్పారు. ఇరువురు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం లేక జనజీవన స్రవంతిలోకి వచ్చేందుకు ఏటూరునాగారంలో మంగళవారం లొంగిపోయారని ఏఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. మావోయిస్టు పార్టీలో పనిచేసే వారెవరైనా భయం లేకుండా పోలీసుల ఎదుట లొంగిపోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో వెంకటాపురం(నూగూరు) సీఐ రవీందర్, ఎస్సై బండారికుమార్ పాల్గొన్నారు.


మావోయిస్టుల లొంగుబాటు వివరాలను తెలుపుతున్న ఏఎస్పీ



చెల్పూర్‌లో కేటీపీపీ ఎదుట రిలే దీక్షల్లో పాల్గొన్న ఇంజనీర్లు

## కేటీపీపీలో ఇంజనీర్ల రిలే దీక్షలు ప్రారంభం

**గణపురం (జయశంకర్ జిల్లా) :** ఆంధ్రా ఇంజనీర్లను వెంటనే వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఇంజనీర్స్ అసోసియేషన్ టీఎస్‌పీఈఏ, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపురం మండలం చెల్పూర్‌లోని కేటీపీపీ ముందు మంగళవారం ఇంజనీర్లు రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ ఉద్యోగులవిభజన స్థానికత ఆధారంగా పూర్తి చేయాలన్నారు. ఆంధ్రా ఉద్యోగులను వెంటనే స్వస్థలాలకుపంపి తెలంగాణ ఉద్యోగుల పదోన్నతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇంజనీర్లకు ఇచ్చిన ప్రమోషన్ల మీద రిలీవ్ అయిన ఆంధ్రా ఇంజనీర్లు కోర్టుకు వెళ్లారన్నారు. కోర్టు ఆదేశాలతో యాజమాన్యం ప్రమోషన్లను వెనక్కి తీసుకోడానికి సిద్ధమవుతుందని వారు తెలిపారు. నాయకులు మల్లయ్య, సంతోష్, నరేష్, రామకృష్ణ, చంద్రశేఖర్, సుజిత్, తిరుపతి తదితరులు దీక్షలో కూర్చోగా వారికి కేటీపీపీలోని ఇంజనీర్లు సంఘీభావం తెలిపారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : టీపీటీఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి

**ములుగు (జయశంకర్ జిల్లా) :** కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్‌ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బి.కొండల్‌రెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు హట్కర్ సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి కొండల్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకుడు కె. వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి బి.రమేష్, జి.నటరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టడంతో పదవీ విరమణ అనంతరంపొందే ప్రయోజనం ఎంత వస్తుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ఈ విధానం అమలైతే ఉద్యోగుల వృద్ధాప్య జీవితం అంధకారంగా మారుతుందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ రద్దు కోసం జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలనిపిలుపునిచ్చారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టీచర్స్ ఫెడరేషన్ నాయకులు సోమేశ్వర్, సారయ్య,సేవానాయక్, మోహన్‌బాబు, ముకుందరెడ్డి,సత్యనారాయణ, కర్నాకర్, సంపత్, మల్లయ్య పాల్గొన్నారు.

# జానపద కళలకు పూర్వవైభవం తేవాలి

### జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా



మహబూబాబాద్ పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తు్న కళాకారులు

**మహబూబాబాద్ అగ్రికల్చర్ :** జానపద కళలను అందరూ బతికించుకుని పూర్వ వైభవం తేవాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్సవం సందర్భంగా మంగళవారం జానపద కళాజాతర కార్యక్రమం జరిగింది. ఈ కళాజాతరను రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జేసీ కె.దామోదర్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి అయూబ్‌అలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఆర్ఎన్ గార్డెన్‌లో రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రీతిమీనా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. గ్రామీణ కళలు, జానపద కళలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఊపిరి పోసిన జానపద కళలకు పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. జేసీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ జనం నోళ్లలో నిత్యంనానే జానపదాలే నిజమైన కళారూపాలన్నారు. ఈ కార్యక్రమంలో చిందుయాక్షగానం, చిరుతల భజ నం, బేతాళుడి కథ, తదితర 50 బృందాలు తమ కళారూపాలు ప్రదర్శించాయి. ఈకార్యక్రమానికి ముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి బస్టాండ్ మీదుగా మథర్‌థెరిస్సా సెంటర్ వరకు విన్యాసాలతో కళాప్రదర్శన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జోనల్ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, జిల్లా అధ్యక్షుడు నాగేంద్రచారి, కార్యదర్శి గంగుల శ్రీనివాస్, తెలంగాణ సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కొమరి వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

## నిలకడగా ప్రణిత్‌తేజ్ ఆరోగ్యం

### తల్లిదండ్రులను పరామర్శించిన ఉన్నతాధికారులు

### నేడు బ్లూలైన్ ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుడికి శస్త్ర చికిత్స



ఆస్పత్రిలో బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న అధికారులు

**దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా):** అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వేడి పాలలో పడి తీవ్రంగా గాయపడి హన్మకొండలోని బ్లూలైన్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సోమారపు ప్రణిత్‌తేజ్‌ను మంగళవారం ఉమ్మడి జిల్లా ఆర్జేడీ రాములు, జిల్లా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, మహిళా శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ చింతల భారతి రెడ్డి, వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కమరున్నీసాబేగంలు పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ 2వ అంగన్‌వాడీ సెంటర్ బాలుడు ప్రణిత్‌తేజ్ సోమవారం ఆడుకుంటూ వేడి పాలగిన్నెలో పడిపోవడంతో 45శాతం కాలిపోయినట్టు పీహెచ్‌సీ వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా బాలుడికి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో వైద్యం అందించారు. శిశు సంక్షేమ శాఖ ఎంత ఖర్చయినా భరిస్తామనడంతో మంగళవారం హన్మకొండలోని బ్లూలైన్ ప్రైవేటు ఆస్పత్రికి బాలుడిని తరలించగా మెరుగైన వైద్యం అందిస్తున్నారు. విధి నిర్వహణలో టీచర్ నిర్లక్ష్యం కారణంగానే సంఘటన జరగడంతో టీచర్, ఆయాను తొలగించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కలెక్టర్ ప్రీతిమీనా, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి ఎప్పటికప్పుడు ప్రణిత్‌తేజ్ ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారన్నారు. ప్రణిత్‌తేజ్‌కు బుధవారం శస్త్ర చికిత్స(కోలాజీన్ చికిత్స) చేయనున్నట్టు వైద్యులు తెలిపారు. ఈ మేరకు రూ.80 వేల చెక్కును ఆస్పత్రి పేరిట అందించనున్నామని లేనినా తెలిపారు. బాలుడికి వైద్య ఖర్చులు ఎంతైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

**ప్రణిత్‌తేజ్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు నివేదికలు..**

ఈ నెల 28న వేడి పాల గిన్నెలో పడి తీవ్ర గాయలపాలైన ప్రణిత్‌తేజ్ ఆరోగ్య పరిస్థితిని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి రోజు వారీగా నివేదికను కోరడంతో ఐసీడీఎస్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. బాలుడికి నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు రోజు శిశు సంక్షేమాధికారులు సమీక్షించాలని విజయేంద్రబోయి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నిర్వహించనున్న శస్త్ర చికిత్సపై మంగళవారం నివేదికను పంపామని లేనినా తెలిపారు.



వరంగల్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం అమిత్‌వర్ధన్

# ప్రయాణికులకు వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి

### వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లలో డీఆర్ఎం అమిత్‌వర్ధన్ తనిఖీలు

**గిర్మాజిపేట(వరంగల్) :** వరంగల్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ అమిత్‌వర్ధన్ ఆదేశించారు. సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గది, ఆర్‌పీఎఫ్, ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ల మరమ్మతు చేయాలనిఅన్నారు. అదనపు సీసీ కెమెరాలను మంజూరుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. స్వచ్ఛ్ రైలు పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వచ్ఛ్‌మరుగుదొడ్ల కార్యక్రమం చేపట్టడంతో డీఆర్ఎం అమిత్‌వర్ధన్ సాయంత్రం 4నుంచి 5.30 గంటల వరకు వరంగల్ రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన అనంతరం రోడ్డు మార్గంలో వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ముందుగా ఆయన సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గదిని తనిఖీ చేసి మరుగుదొడ్లను పరిశీలించారు.జనరల్ వెయిటింగ్ హాల్‌ను మరింతగా మెరుగుపరచాలని చెప్పారు. అక్కడి నుంచి ఆర్‌పీఎఫ్ ఠాణాకు వెళ్లి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును సీఐ నర్సింహ వివరించారు. అలాగే రేకుల షెడ్‌లో ఉన్న ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ వర్షం పడితే పైకప్పు కురుస్తుండడంతో ఫైళ్లు తడుస్తున్నాయని ఎస్సై ఎస్.శ్రీనివాస్ చెప్పగా డీఆర్ఎం మరమ్మతు చేయించాలని అక్కడే ఉన్న ఐఓడబ్ల్యూ అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ ప్రయాణికుల వసతులు తదితర విషయాలను స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు డీఆర్ఎంకు వివరించారు. ఈ తనిఖీల్లో రైల్వే డివిజనల్ వివిధ విభాగాల అధికారులు డాక్టర్ సుమిత్‌వర్మ, మనోహర్ రెడ్డి,అనిల్‌కుమార్, పూర్ణచందర్, శ్రీనునాయక్, స్థానిక సిసిఐ రాజ్‌గోపాల్, సిటిఐ బి.శ్రీనివాసరావు, సిబిఎస్ఆర్ రాంనాయక్, ఐఓడబ్లు అధికారి సత్యనారాయణ, టెలి ఇంజనీయర్ వెంకటేశ్వర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌ద్వివేది, ఆర్‌పీఎఫ్ ఎస్సై క్రాంతి కుమార్, జీఆర్‌పీ ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

**కాజీపేటలో రైల్వే డీఆర్ఎం..**

**కాజీపేట :** కాజీపేటలో మంగళవారం దక్షిణమధ్య రైల్వే డీఆర్ఎం అమిత్‌వర్ధన్ ప్రత్యేక తనిఖీలు చేశారు. దానాపూర్‌ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన డీఆర్ఎం కాజీపేటలో దిగి ముందుగా రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారాలు, క్యాంటిన్, స్టాల్స్, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులను తనిఖీ చేశారు. స్టేషన్‌లో వెయిటింగ్ హాల్‌లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్లాట్‌ఫారాలు, మరుగుదొడ్లు అనుకున్న స్థాయిలో పరిశుభ్రంగా లేవని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని మందలించారు. అనంతరం రైల్వే కమ్యూనిటీ హాల్‌లో సేఫ్టీ విభాగం ఉద్యోగులు, అధికారులతో డీఆర్ఎం అమిత్‌వర్ధన్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రైల్వే శాఖ పూర్తిగా సేఫ్టీ విభాగంపైనే ఆధారపడి నడుస్తుందన్నారు.

## జీపీఎస్ రద్దు చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పరకాల :** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు జీపీఎస్ రద్దు చేయాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు వారు మాట్లాడారు. రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 30వ తేదీన రాష్ట్రం, జిల్లా, మండల కార్యాలయ పరిధిలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 1న తహసీల్దార్ కార్యాలయాల్లో భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ సృజన్, ఆర్ఐలు శ్రీధర్, సంపత్‌రావు, ఎస్ఏ అన్నపూర్ణ, జేఏ శైలజ, వీఆర్ఓలు రమేష్, భద్రయ్య, మోహన్, సత్యనారాయణ, జాన్‌మియా, రమ్య, అచ్చుత, సులోచన పాల్గొన్నారు.

# అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి

◆ పరకాలలో అఖిల పక్షం నాయకుల డిమాండ్ ◆ వినాయకుడికి వినతి పత్రం

**పరకాల :** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ముందుండి పోరాడిన ఉద్యమ గడ్డ పరకాలను అమర వీరుల జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో వినాయకుడికి వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, పరకాల గడ్డపై పుట్టిన భూపాలపల్లి ఎమ్మెల్యే సిరికొండ మధుసూదనాచారి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మంచి మనసును కలిపించు దేవుడా అంటూ వేడుకున్నారు. ప్రజలను మభ్యపడుతూ రేపుమాపు అంటూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప.. ఇప్పటివరకు చేసిందేమి లేదని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే ఒప్పుకుంటే నాకేమి అభ్యంతరం లేదు అంటూ ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు.

ఆగస్టులో జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజన్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి తననోటనే ప్రకటిస్తారని చెప్పిన ఎమ్మెల్యే నేటికి కూడా అది అమలు చేయలేదని వార ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు జిల్లాపై స్పష్టతను తెలుపాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొల్గూరి రాజేశ్వర్ రావు, పిట్ట వీరస్వామి, నలుబాల కిష్టయ్య, కృష్ణారావు, బాబురావు, సర్వేశం, వీరస్వామి, మహేశ్వరం, రవీందర్, రాంచందర్, కృష్ణంరాజు, మేఘనాథ్, పసుల రమేష్, గోపీనాథ్, యాట నరేష్, మడికొండ సంపత్, దేవరాజు, జయపాల్‌రెడ్డి, దెంచ నాదుల సత్యం, పాలకుర్తి తిరుపతి, లింగాల సత్యం, సాదు వైకుంఠం, ఒంటేరు రాజమౌళి, నక్క చిరంజీవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వినాయకుడికి వినతిపత్రాన్ని అందజేస్తున్న అఖిల పక్షం నాయకులు

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**పరకాల :** పరకాల ఆర్టీసీ డిపో సమస్యలపై డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ జన్ను సుగుణాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల సమయంలో 99592 260512 అమూల్యమైన సూచనలను ఫోన్‌ద్వారా అందించాలని ఆయన కోరారు.

## 'పోటీ ప్రపంచంలో రాణించాలి'


సైన్స్ సెమినార్‌లో మాట్లాడుతున్న ఎంఈవో యాదవరెడ్డి

**శాయంపేట :** విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలని ఎంఈవో పున్నం యాదవరెడ్డి అన్నారు. శాయంపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం 'స్వచ్ఛ భారత్‌లో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 12 పాఠశాలల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. జి.రచన (పెద్దకోడెపాక), బి.ప్రియాంక (శాయంపేట) పాఠశాలల విద్యార్థినులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, సీతాలక్ష్మి, ఉపాధ్యాయులు శశికళాధర్ పాల్గొన్నారు.

## నవరాత్రుల్లో భాగంగా 3న బంపర్ డ్రా

**పరకాల :** పట్టణంలోని కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి మండపం ఆధ్వర్యంలో హీరో గ్లామర్ బైక్‌ను బంపర్ డ్రాగా ఏర్పాటు చేశారు. భక్తులు రూ.100 చెల్లించి టోకెన్‌పొందిన వారిని డ్రాలో పేరు నమోదు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ విద్యాసాగర్‌రావు టోకెన్లను కొనుగోలు చేశారు. ఈ డ్రాను 3వ తేదీన నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు కుక్కల విజయ్ పేర్కొన్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

**సంగెం :** కాట్రాపల్లి (హవేలి)లో ఏడాది క్రితం నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తులుకన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ స్థలదాత జోజుల రాంచందర్‌రావుకు ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసాచార్యులు, ఆలయ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సర్పంచ్ లతాబుచ్చిరెడ్డి దంపతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు నర్మద మాధవరెడ్డి, వెంకటాపురం, గుంటూర్‌పల్లి, సంగెం గ్రామాల భక్తులు పాల్గొన్నారు.


ధ్వజ స్తంభానికి మొక్కుతున్న భక్తులు

## స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి : ఐకేపీ

**శాయంపేట :** స్వయం సహయక సంఘాలు లావాదేవీలను సకాలంలో నిర్వహించి బలోపేతం కావాలని ఐకేపీ ఏరియా కోఆర్డినేటర్ దయాకర్ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సురేఖ మండల సమాఖ్య 13వార్షిక మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 12 గ్రామ సంఘాలకు సంబంధించి లావాదేవాలు సక్రమంగా లేదని, బకాయిలు చెల్లించడం లేదన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకోకసారి స్వయం సహయక సంఘాల అధ్యక్షులను తప్పనిసరిగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం మండల సమాఖ్య లావాదేవీలను సభ్యులకు చదివి వినిపించారు. సంఘం రూ.3.15లక్షల లాభాల్లో ఉన్నట్లు తెలిపారు. ఈ మహాసభలో ఏపీఎం శ్రీధర్‌రెడ్డి, అధ్యక్షురాలు ఎడ్ల రజిత, కార్యదర్శి దొడ్డిపాక రమ, కోశాధికారి శ్రీలక్ష్మి, సీసీలు విజయ్‌కుమార్, నర్సయ్య, జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

## రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు


రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు

**సంగెం :** ప్రయాణీకులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు బురదలోకి కూరుకుపోయిన సంఘటన మంగళవారం జరిగింది. కాట్రపల్లి- వెంకటాపురం గ్రామాల మధ్యన ఉన్న వరిపొలాల వద్ద ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా ప్రక్కకు పోవడంతో బురదగా ఉన్నరోడ్డు నుంచి ఒరిగిపోయి కూరుకుపోయింది. వరంగల్- కొత్తగూడెంవయా స్తంభంపల్లి, వెంకటాపురం, కాట్రపల్లి, సంగెం గ్రామాల మీదుగా కొత్తగూడెం గ్రామం వరకు నడిచే బస్సు మంగళవారం ఉదయం కొత్తగూడెం నుంచి 52మంది ప్రయాణీకులతో కాట్రపల్లి గ్రామం దాటిన అనంతరం ప్రమాదం జరిగింది. దీంతో బస్సు డ్రైవర్ చాకచక్యంతో బస్సు బ్రేక్‌వేసి నిలిపి వేయడంతో ప్రయాణీకులంతా ఊపిరి పీల్చుకొని డ్రైవర్‌ను అభినందించారు.

## 'ప్రతీ విద్యార్థికి ఆధార్ నమోదు చేయాలి'

**పరకాల :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్‌లో ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలని జిల్లా విద్యాధికారినారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావే శాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 31వరకు విద్యార్థులకు ఆధార్ నంబర్‌నమోదుచేయకుంటే మెమోలు జారీచేయడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని అన్నారు. అనంతరం సర్వశిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఎమ్మార్సీ, సీఆర్‌పీ, ఎంఐఎస్‌కు సంబంధించినఉద్యోగులు తమకు వేతనాలు పెంచాలని కోరుతూ డీఈవోకు వినతిపత్రాన్ని అందించారు. ఎంఈఓ భిక్షపతి, సీఆర్‌పీలు రవేష్ బాబు, రఘుపతి, నాగరాజు, కరుణ, కవిత, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

## 'సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి'

**దామెర :** సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని టీఎన్‌జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడు షఫీ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆ దిశన పలు మార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. దీంతో సీపీఎస్ విధానంతో ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులోభాగంగానే మంగళవారం అన్ని మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపడుతున్నట్లు, సెప్టెంబర్ 1న చీకటి దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా ఉపాధ్యక్షురాలు, తహసీల్దార్ బి.సరిత, నాయబ్ తహసీల్దార్ ఎన్.హేమ, సీనియర్ సహాయకుడు సుధాకర్, వీఆర్‌వోల సంఘం జిల్లా సహ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, వీఆర్‌వోలు సంపత్, కృష్ణమూర్తి, నర్సింహులు, మెడికల్ సిబ్బంది విద్యాసాగర్, శంకర్, శారదబాయి, హెలెన్, సుమలత, మనోహర్, వీఆర్‌ఏలు దేవేందర్, బాబురావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'మాతృభాషను కాపాడుకోవాలి'

**పరకాల :** మాతృభాషను ప్రతీ ఒక్కరు కాపాడుకోవాలని తెలంగాణ రక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటూరి శ్రీధరాచార్య అన్నారు. తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జూనియర్ కళాశాలలో భాష పితామహులు గిడుగు రాంమూర్తి పంతుల జయంతి వేడుకలను మంగళవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అడప రాజు, కామిడి సతీష్‌రెడ్డి, ఎడ్ల సుధాకర్, కె.జనార్ధన్‌రావు, పాకాల శ్రీనివాసరెడ్డి, వజ్జీరు ప్రదీప్, రాజు, సల్మాన్, రాజేందర్ పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ప్రమాణ స్వీకారం


సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

**వరంగల్ రూరల్ కల్చరల్ :** అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రూరల్ జిల్లా కార్యవర్గ సంఘం బుధవారం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రచార కార్యదర్శి ఆవురుపల్లి శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు. వరంగల్ అర్బన్‌లోని బట్టల బజారులోని సమితి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. బట్టబజార్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఉదయం 10గంటలకు ప్రమాణ స్వీకారం జరుగుతుందని పేర్కొన్నారు. జాతీయ వ్యవస్థాపకుడు రాజ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా కందకట్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి యోగానంద్, కన్వీనర్‌గా చిట్టిమల్ల నాగరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి గురు స్వాములు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## 'ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి చేయాలి'

**గీసుగొండ :** భావిభారత ఆరోగ్యసమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు తమవంతు కృషి చేయాలని ఎంఈవో సృజన్ తేజ కోరారు. 'స్వచ్ఛ భారత్ సాధించడంలో సైన్స్ టెక్నాలజీ పాత్ర 'అనే అంశంపై మంగళవారం విద్యార్థులకు మండలస్థాయిలో ఎంఆర్‌సీ కార్యాలయంలో వ్యక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 80శాతం వ్యాధులు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వల్లే వస్తున్నాయన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు గంగదేవిపల్లి పాఠశాలకు చెందిన ప్రణయ్‌కుమార్‌కు ప్రథమ బహుమతిరాగా, మొగిలిచర్ల స్కూల్‌కు చెందిన సాయివర్షితకు ద్వితీయ బహుమతి సాధించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో తెలిపారు.

సర్కారీ దవాఖానాల్లో రోగులకు మందుల పంపిణీలో పారదర్శకతను పెంపొందించే దిశగా ప్రవేశపెట్టిన 'ఈ-ఔషధి' సాఫ్ట్‌వేర్ వినియోగంలో అవాంతరాలు ఎదురవుతున్నాయి.. గత మార్చి నుంచే ఈవిధానం అమల్లోకి వచ్చినప్పటికీ ఇప్పటిదాకా నిర్వహణ గాడిన పడలేదు. వైద్యులు, ఫార్మసిస్టుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓపీకి వచ్చే రోగుల వివరాలు, వారికి రాసిన మందుల చిట్టాను ఎప్పటికప్పుడు ఈ-ఔషధి సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం లేదు. ఇందులో తమ తమ దవాఖానాలకు అవసరమైన మందుల వివరాలతో సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు ఇండెంట్ పెట్టడానికి వాడి వదిలేస్తున్నారు. ఫలితంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బృహత్తర లక్ష్యం నీరుగారుతోంది.



# హతవిధీ 'ఈ-ఔషధి'

- 'ఈ-ఔషధి' సాఫ్ట్‌వేర్ వినియోగంలో సర్కారీ దవాఖానాల వెనుకంజ
- వైద్యులు, ఫార్మసిస్టులు చొరవ చూపకపోవడంతో కానరాని సత్ఫలితాలు
- ఆన్‌లైన్‌లో రోగులు, ఔషధాల వివరాల నమోదులో నిర్లక్ష్యం

▫ జనగామ, ఆంధ్రజ్యోతి

ప్రభుత్వ ఆస్పత్రుల సేవలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రవేశపెట్టిన సరికొత్త యత్నం 'ఈ-ఔషధి' సాఫ్ట్‌వేర్. దీని వినియోగం జనగామ జిల్లాలోని దవాఖానల్లో ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. గత మార్చి నుంచి ఈ విధానం అమల్లోకి వచ్చినప్పటికీ ఇంకా గాడిలో పడలేదు.

## నమోదుచేయాల్సిన వివరాలివీ..

- ఓపీ విభాగానికి వచ్చే రోగుల ఆధార్ కార్డు నంబర్‌ను ఈ-ఔషధిలో నమోదు చేయాలి.
- వైద్య పరీక్షల సమాచారం పేర్కొనాలి.
- డాక్టర్ రాసిన మందుల లిస్ట్‌ను అప్‌లోడ్ చేయాలి.
- ఏయే రకాల మందులు అందించారనే దానిపై విభజనాత్మక సమాచారం పొందుపర్చాలి.

## ప్రయోజనాలివీ..

- సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదుచేస్తే అటు రోగులకు, ఇటు వైద్యులకు ఎంతో సౌకర్యం ఉంటుంది.
- రోగి ఇప్పటివరకు తీసుకున్న మందుల చిట్టాను ఎల్లవేళలా ఆన్‌లైన్‌లో సాఫ్ట్‌వేర్‌లో చూడొచ్చు.
- రోగి పేరు, అతడికి చికిత్స అందించిన డాక్టర్ పేరు ఉంటాయి. భవిష్యత్తులో అతడు వేరే ప్రాంతంలోని సర్కారు దవాఖానలో చికిత్సపొందాల్సి వస్తే అక్కడ ఆన్‌లైన్‌లో వివరాలన్నీ ప్రత్యక్షమవుతాయి. రోగి ఆధార్‌కార్డు నంబర్‌తో గతంలో అతడు పొందిన వైద్యసేవల వివరాలు వస్తాయి.
- ఇక మెడికల్ రిపోర్ట్‌ల అవసరం లేదు. ఆధార్ కార్డు నంబర్ ఉంటే చాలు.. ఆస్పత్రికి వెళ్లి 'ఈ ఔషధి'లో రోగి ఆధార్ కార్డు నంబర్ కొట్టగానే ఆన్‌లైన్‌లో మెడికల్ రిపోర్టులు కనిపిస్తాయి.
- ఈ- ఔషధి సాఫ్ట్‌వేర్ వాడకంతో ఎప్పటికప్పుడు జిల్లాలోని మందుల నిల్వల వివరాలను అధికారులు తెలుసుకోవచ్చు. ఏయే మందులున్నాయి? ఎన్ని ఉన్నాయి? అనేది ఆన్‌లైన్‌లో చూడొచ్చు.

## అమలులో అవాంతరాలు..

ఈ- ఔషధి కింద రోగి వివరాలను నమోదు సక్రమంగా చేయడం లేదు. ఇంటర్నెట్ సమస్యను చూపి కొందరు అంటుండగా, మరికొందరు కేసీఆర్ కిట్ తదితర వివరాలకే సమయం సరిపోతోందని చెబుతున్నారు. ఓపీ సంఖ్య తక్కువగా ఉండేప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనూ రోగి వివరాల నమోదులో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఈ సాఫ్ట్‌వేర్ వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారిస్తే సాఫ్ట్‌వేర్ వినియోగం పకడ్బందీగా జరుగునుంది.

## అక్రమాలకు అడ్డుకట్ట

- **మందుల విక్రయాలు** : కొంతమంది సిబ్బంది ప్రైవేటు ఆస్పత్రులు, మెడికల్‌షాపులకు ప్రభుత్వ మందులు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ-ఔషధి సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదు చేయడం మొదలైతే ఇలాంటి అక్రమాలకు తెరపడుతుంది.
- **యూసీ సమర్పించకుండానే..** : ఏరియా ఆస్పత్రులు, జిల్లా దవాఖానాల్లో ప్రభుత్వం సరఫరా చేసే మందులు సరిపోకుంటే, సంబంధిత బడ్జెట్‌లో 20 శాతం నిధులు వెచ్చించి బయటి నుంచి ఔషధాలు కొనొచ్చు. ప్రభుత్వానికి యుటిలైజేషన్ సర్టిఫికెట్(యూసీ) సమర్పించకుండానే ఆయా దవాఖానాలు అక్రమాలకు పాల్పడుతున్నాయన్న విమర్శలున్నాయి.



### పనిఒత్తిడితో సంపూర్ణంగా అమలు కావడంలేదు

ఈ- ఔషధి విధానం జిల్లా వ్యాప్తంగా 70 శాతం ఆస్పత్రులలో ప్రారంభించినప్పటికీ సంపూర్ణంగా అమలు కావడంలేదు. మందుల ఇండెంట్ నమోదుకు మాత్రం సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నాం. ఓపీ రోగుల వివరాల నమోదులో వెనుకంజలో ఉన్న మాట వాస్తవమే. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ విధానాన్ని అమలు చేయాలని ఆయా ఆస్పత్రుల వైద్యాధికారులకు ఆదేశాలు జారీచేశాం.

- డాక్టర్ అన్నప్రసన్నకుమారి, డీఎంహెచ్‌వో, జనగామ

---

చదువులు మధ్యలో ఆపేసినవారికి, బడికి వెళ్లి చదువుకోలేకపోయిన వయోజనులకు స్వాగతం పలుకుతున్నాయి సార్వత్రిక విద్యాకేంద్రాలు. చదవడం, రాయడం తెలిసినవారు నేరుగా ఓపెన్ టెన్త్‌లో, పది పాసైనవారు ఓపెన్ ఇంటర్‌లో అడ్మిషన్ పొందొచ్చు. గత శుక్రవారం నుంచే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవగా, సెప్టెంబర్ 4 దాకా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుముతో సెప్టెంబర్ 5 నుంచి 14 వరకు ఫీజు చెల్లించే వెసులుబాటు కల్పించారు. విద్యార్హతలు పెంచుకొని భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని భావించే చిరుద్యోగులకు ఇది సువర్ణావకాశం. అంతేకాకుండా ఓపెన్ ఇంటర్ పూర్తిచేసినవారు ఎంసెట్, డీఎడ్, లాసెట్ పరీక్షలు రాయొచ్చు. ఆయా కోర్సుల్లోనూ చేరి ఉన్నత విద్యలు పూర్తి చేయొచ్చు.



# వయోజనులకు ఓపెన్ ఛాన్స్

## సార్వత్రిక విద్యా కేంద్రాలతో ఆగిపోయిన చదువులు కొనసాగించే అవకాశం

కనీస విద్యార్హతను సముపార్జించుకునే సులువైన మార్గమిదే • సెప్టెంబరు 4 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు

**జిల్లాలవారీగా ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు**

| జిల్లా | టెన్త్ | ఇంటర్ |
|---|---|---|
| జనగామ | 11 | 13 |
| వరంగల్ అర్బన్ | 10 | 14 |
| వరంగల్ రూరల్ | 14 | 16 |
| మహబూబాబాద్ | 16 | 18 |
| జయశంకర్ | 17 | 18 |

▫ వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్

ఓపెన్ స్కూళ్ల పనివేళలు అభ్యర్థులందరికీ ఎంతో అనుకూలంగా ఉంటాయి. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు వారు ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రాల్లో తరగతులు నిర్వహిస్తారు. వీటిలో ప్రతీ ఆదివారం, నెలలో రెండో శనివారాల్లో తరగతులు జరుగుతాయి. విద్యా సంవత్సరంలో మొత్తం 30 కాంటాక్ట్ క్లాసులు ఉంటాయి. తరగతులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లే విద్యార్థులకు సమకూర్చుతారు. విద్యార్థులు కనీసం 24 కాంటాక్ట్ క్లాసులకు కచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. వీటికి హాజరై అసైన్‌మెంట్లను పూర్తి చేసిన విద్యార్థులే పరీక్ష ఫీజు చెల్లించేందుకు అనుమతిస్తారు. విద్యార్థులు తమకు ఇచ్చిన స్టడీ మెటీరియల్స్‌లోని పాఠ్యాంశాలను చదివి కాంటాక్ట్ తరగతుల్లో సందేహాలను నివృతి చేసుకోవాలి.

## ప్రవేశాలకు అర్హతలివీ..

- ఓపెన్ టెన్త్‌లో అడ్మిషన్లు పొందగోరే అభ్యర్థులు ఆగస్టు 2017 నాటికి 14 సంవత్సరాలు, ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు 15 ఏళ్లు ఉండాలి. ఎలాంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.
- పదోతరగతిలో చేరాలంటే చదవడం, రాయడంపై అవగాహన ఉంటే చాలు.
- ఇంటర్‌కైతే పది పాసై ఉండాలి.
- ప్రవేశ దరఖాస్తుతో పాటు వయసు ధ్రువీకరణ పత్రం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు చెందిన అభ్యర్థులు ఆయా కేటగిరీల ధ్రువపత్రాలను జతపర్చాలి.

## ప్రవేశ పరీక్ష ఫీజుల వివరాలివీ..

- పదోతరగతి జనరల్ కేటగిరీకి చెందిన పురుషులు రూ.1000, దరఖాస్తు ఫీజు రూ. 100తో కలిపి మొత్తం రూ.1100 చెల్లించాలి.
- మిగిలిన అన్ని కేటగిరీలకు చెందిన మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు సంబంధించిన పురుషులు దరఖాస్తు ఫీజు రూ.100తో కలిపి మొత్తం అడ్మిషన్ ఫీజు రూ.700 చెల్లించాలి.
- ఇంటర్‌కైతే జనరల్ కేటగిరీకి చెందిన పురుషులు రూ.1100 అడ్మిషన్ ఫీజు, రూ.200 దరఖాస్తు ఫీజుతో మొత్తం రూ.1300 చెల్లించాలి.
- ఇతర కేటగిరీలకు చెందిన వారైతే అడ్మిషన్ ఫీజు రూ.800తో పాటు రూ.200 దరఖాస్తు ఫీజు మొత్తం రూ.1000 చెల్లించాలి. ఈ ఫీజులను మీసేవలో మాత్రమే చెల్లించాలి.

## ఏప్రిల్, మేలో ఎగ్జామ్‌లు..

- పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక్కో సబ్జెక్టుకు రూ.100 చొప్పున చెల్లించాలి.



- టెన్త్‌లో ప్రాక్టికల్స్ కలిగిన సబ్జెక్టు పరీక్ష ఫీజుకు అదనంగా రూ.50 చెల్లించాలి.
- ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ. 150 చొప్పున ప్రాక్టికల్స్ సబ్జెక్టుకు అదనంగా రూ.100 చొప్పున మీసేవా కేంద్రాల్లో చెల్లించాలి.
- ఫీజులు చెల్లించిన విద్యార్థులకు ఏప్రిల్ లేదా మే నెలల్లో జరిగే పరీక్షలకు అనుమతిస్తారు.

## మార్కుల బదలాయింపునకు అవకాశం

రెగ్యులర్ పది, ఇంటర్ పరీక్షలు రాసి ఫెయిలైన విద్యార్థులు ఓపెన్ స్కూల్ పరీక్షలు రాస్తే రెగ్యులర్ కోర్సులో ఫెయిల్ అయినప్పటి నుంచి అయిదేళ్లలోపు ఓపెన్ స్కూల్లో చేరితే ఓ వెసులుబాటు ఉంది. రెగ్యులర్ పది, ఇంటర్‌లలో పాసైన వాటిలో నుంచి ఏవైనా రెండు సబ్జెక్టుల మార్కులను వారు ఓపెన్ సర్టిఫికెట్‌కు బదలాయించుకునే అవకాశం ఉంది. టెన్త్‌లో హిందీ మార్కులను బదలాయించుకునే అవకాశం మాత్రం ఉండదు. ఇలా మార్కులు బదలాయించుకున్న విద్యార్థులు మిగతా మూడు సబ్జెక్టులకు పరీక్ష రాస్తే సరిపోతుంది. మార్కులను బదలాయించుకునేందుకు పదిలో సబ్జెక్టుకు రూ.100 చొప్పున, ఇంటర్‌కు రూ.150 చొప్పున ప్రవేశ సమయంలో అదనంగా చెల్లించాలి.

## సబ్జెక్టులివీ..

- తెలంగాణ ఓపెన్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదోతరగతిలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, ఒరియా మాధ్యమాల్లో బోధన ఉంటుంది. ఏదైనా ఒక దానిని ఎంపిక చేసుకోవచ్చు.
- ఇంటర్‌కు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో ఒక దాన్ని ఎంపిక చేసుకోవాలి.
- పదోతరగతిలో సబ్జెక్టులను మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూపు ఏలో భాషలు, గ్రూపు బిలో ప్రధాన సబ్జెక్టులు, గ్రూపు సీలో వృత్తివిద్యా కోర్సులు ఉంటాయి. గ్రూపు ఏ, బీల నుంచి కనీసం రెండు సబ్జెక్టుల చొప్పున మొత్తం ఐదు సబ్జెక్టులను విద్యార్థులు తమకు నచ్చినవి ఎంపిక చేసుకోవచ్చు.
- ఇంటర్‌లో గ్రూపు ఏలో భాషలు, గ్రూపు బీలో ఆప్షనల్స్, గ్రూప్ సీలో వృత్తివిద్యా కోర్సులు ఉంటాయి.
- విద్యార్థులు గ్రూపు ఏలో ఇంగ్లీష్‌తో పాటు నచ్చిన భాషను ఒకదానిని ఎంపిక చేసుకొని గ్రూపు సీలో వారికి నచ్చిన గ్రూపు కాంబినేషన్లను ఎంపిక చేసుకోవాలి. వృత్తి విద్యా కోర్సులను ఎంపిక చేసుకోవచ్చు.

### చిరుద్యోగులు పనిచేస్తూ చదువుకోవచ్చు

గృహిణులు, చిరుద్యోగులు చదువుకోవడానికి ఇది చక్కటి అవకాశం. ఎలాంటి అర్హతలు లేకుండా ఓపెన్ స్కూల్లో పదోతరగతి ప్రవేశాలు పొందొచ్చు. చిరుద్యోగులు వారి విద్యార్హతలు ఈ విధానంలో పెంచుకునే వీలుంది. గృహిణులు ఇంటి పని చేసుకుంటూనే చదువుకునే వెసులుబాటు ఉంది.

- సున్నం శ్రీనివాసాచారి, ఇన్‌చార్జి ఆర్‌జేడీ, వరంగల్





### దళారులను ఆశ్రయించొద్దు

ఓపెన్ స్కూల్లో ప్రవేశాల కోసం దళారులను ఆశ్రయించొద్దు. సమీప అధ్యయన కేంద్రాల్లోని ప్రధానోపాధ్యాయులను లేదా ఉపాధ్యాయులను మాత్రమే సంప్రదించాలి. పాస్ గ్యారంటీ కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు. రెగ్యులర్ పాఠశాలల్లో చదువుకోలేని వారికి ఇది సువర్ణావకాశం.

- మురాల శంకర్‌రావు, కోఆర్డినేటర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్స్

---

> "విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి"
>
> - ప్రజాప్రతినిధులు, అధికారుల మాట

▫ మహబూబాబాద్ ఎడ్యుకేషన్

ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు కోటలు దాటినా.. చేతలు గడప దాటడం లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు క్రీడాభాగ్యం దక్కని తీరు గురించి తెలుసుకుంటే ఎవరైనా ఇదే అభిప్రాయానికి వచ్చేస్తారు.. పాఠశాల దశ దాకా ఆటల్లో ఆరితేరిన ఎందరో విద్యార్థులు గవర్నమెంటు కాలేజీల గడపతొక్కేసరికి క్రీడలకు దూరమవుతున్నారు.. ఇందుకు కారణం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏ ఒక్క కాలేజీలోనూ ఫిజికల్ డైరెక్టర్(పీడీ) లేకపోవడమే. జూనియర్ కళాశాల అంటే చదువులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం వచ్చేలా నిర్వహణ తీరు ఉందనేది దాచినా దాగని సత్యం. ఈ ప్రతికూల ముద్రను తొలగించుకునే దిశగా అడుగులుపడాల్సిన అవసరం ఉంది.

## కొత్త జిల్లాలు ఏర్పడినా..

జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు క్రీడాభ్యాసం అనేది కలగానే మిగిలిపోయింది. ప్రభుత్వం క్రీడా సామగ్రిని అందిస్తున్నా.. దాన్ని విద్యార్థులకు అందించి వినియోగంలోకి తెచ్చేందుకు ఫిజికల్ డైరెక్టర్లు(పీడీలు) లేరు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

| | |
|---|---|
| జూనియర్ కాలేజీలు | 49 |
| మొత్తం విద్యార్థులు | 14,624 |
| ప్రథమ సంవత్సరం | 7721 |
| ద్వితీయ సంవత్సరం | 6903 |

ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా అన్ని కళాశాలల్లోనూ ఇదే పరిస్థితి. కొత్త జిల్లాలు ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా ఒక్క కళాశాలకు కూడా పీడీని నియమించకపోవడం గమనార్హం.

## ప్రభుత్వం నిర్లక్ష్యం.. విద్యార్థుల్లో నైరాశ్యం

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా జూనియర్ కాలేజీల్లో పీడీల నియామకానికి బాటలు పడటం లేదు. ఫలితంగా పదోతరగతి తర్వాత క్రీడల్లో రాణించాలని భావించిన పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులను నైరాశ్యం ఆవరిస్తోంది. తమకెంతో ఇష్టమైన క్రీడలో నైపుణ్యాన్ని పెంచుకునే అవకాశం లేకపోయిందని ఎంతోమంది వాపోతున్నారు. ఒకవేళ గవర్నమెంటు జూనియర్ కాలేజీల్లో పీడీలను నియమించి, విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు అందిస్తే ఎన్నో సత్ఫలితాలు వస్తాయి. ఎంతోమంది విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో సీట్లు పొందే అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలోనూ క్రీడా కోటా ఎంతో తోడ్పడుతుంది.

## క్రీడా సామగ్రి అందినా.. ఫలితం సున్నా

విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు ప్రభుత్వం వివిధ క్రీడలకు సంబంధించిన కిట్‌లను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపిణీ చేసింది. ఈవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 49 కళాశాలలకు క్రీడా కిట్లు అందాయి. వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్యారంబోర్డు, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, షటిల్‌బ్యాట్లు, షాట్‌పుట్, జావలిన్ త్రో, టెన్నికాయిట్, డిస్కస్‌త్రో, టెన్నిస్‌బాల్, స్కిప్పింగ్, స్పోర్ట్స్‌డ్రెస్, గాలిపంపులను కళాశాలలకు పంపిణీచేశారు. ఇవన్నీ అందడం ఒక ఎత్తు.. వాటిని వినియోగంలోకి తేవడం మరో ఎత్తు. వినియోగంలోకి తెచ్చే పనే పడకేసింది.



మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల



# 0/49

## ఉమ్మడి జిల్లాలోని జూనియర్ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్లు లేరాయె..

- మైదానాలు, క్రీడా సామగ్రి ఉన్నా.. ఆటలాడించే వారే లేకపాయె..
- ఏళ్లుగా భర్తీకి నోచుకోని పీడీ పోస్టులు
- క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహం కరువు

**జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు, పీడీల సంఖ్య**

| జిల్లా | కళాశాలలు | ప్రథమ | ద్వితీయ | మొత్తం | పీడీలు |
|---|---|---|---|---|---|
| వరంగల్ అర్బన్ | 09 | 2056 | 2321 | 4377 | 0 |
| వరంగల్‌రూరల్ | 11 | 1209 | 980 | 2189 | 0 |
| మహబూబాబాద్ | 10 | 1440 | 1280 | 2720 | 0 |
| జయశంకర్ | 12 | 1554 | 1450 | 3004 | 0 |
| జనగామ | 07 | 1462 | 862 | 2324 | 0 |
| మొత్తం | 49 | 7721 | 6903 | 14,624 | 0 |

---



# ప్రాచీన ఆలయాలకు దూపం, దీపం నామమాత్రం

- డీడీఎం స్కీం ద్వారా ఒక్కో ఆలయానికి నెలకు రూ.6 వేలు
- నిధుల వినియోగంపై పర్యవేక్షణ కరువు
- పలు కోవెలల్లో పూజాదికాల నిర్వహణ అంతంతే..

▫ పోచమ్మమైదాన్ (వరంగల్ అర్బన్ జిల్లా)

చారిత్రక ప్రాధాన్యం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం సంతరించుకున్న ప్రాచీన ఆలయాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నెన్నో ఉన్నాయి. ఇటువంటి ఎన్నో కోవెలలు దూప,దీప నైవేద్యాలకు నోచుకోని పరిస్థితిని గతంలో ఎదుర్కొనేవి. ఈ పరిస్థితిని మార్చి, ప్రాచీన దేవాలయాలకు నిత్యం దూప,దీప నైవేద్యాలు అందించేందుకు ప్రవేశపెట్టిన పథకమే డీడీఎం. దీని అమలుపై పర్యవేక్షణ కొరవడింది. పూజాదికాలు నిర్వహించేందుకు ప్రతినెలా ప్రభుత్వం నుంచి అందుతున్న రూ.6వేలను సద్వినియోగం చేసుకుంటున్న ఆలయాలు ఎన్ని? అనే దిశగా ఆరా తీసిన దాఖలాలే లేవు. వివరాలివీ..

ప్రాచీన ఆలయాలను తెరిపించి, వాటికి దూపదీప నైవేద్యాలు సమర్పించేందుకు నాటీ సీఎం వైఎస్ఆర్ దూప, దీప నైవేద్యాలు (డీడీఎం) స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. అప్పట్లో ఈ పథకం కింద ఎంపిక చేసిన ఒక్కో ప్రాచీన ఆలయంలో దూప,దీపాలు అందించేందుకు ప్రతినెలా రూ.2500 చెల్లించేవారు. రాష్ట్ర విభజన అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీడీఎం సాయాన్ని రూ.6వేలకు పెంచారు. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ఆయా ఆలయాల అర్చకుల ఖాతాల్లో జమచేస్తున్నారు. ఆ రూ.6 వేలతో పూజాదికాలు నిర్వహిస్తున్నారు అర్చకులు.

## స్కీం పరిధిలో 285 ఆలయాలు..

దూప, దీప నైవేద్యాల స్కీం కింద ఉమ్మడి వరంగల్ జిల్లాలో 285 ప్రాచీన ఆలయాలను ఎంపిక చేశారు. ఇందులో అధిక శాతం ఆలయాలు గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నాయి. ఇలా సుదూరంగా ఉన్న ఒక్కో గుడికి, ఒక్కో విశిష్టత , చారిత్రక నేపథ్యం ఉన్నాయి. ఆలయాలలో పూజలు నిర్వహించే అర్చకులే ప్రస్తుతానికి దూపదీప నైవేద్యాల పథకం అమలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

## 'పలు'చగా నిధుల వినియోగం..

డీడీఎం స్కీం పరిధిలోని పలు ఆలయాల్లో దూప, దీప నైవేద్యాల నిర్వహణ సరిగ్గా జరగడం లేదనే ఆరోపణలూ వస్తున్నాయి. పలుచోట్ల వారానికి ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే దూప, దీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా దూప దీప నైవేద్యాలు సమర్పించే ఆలయాలు ఏ మేరకు ఉన్నాయనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో నిధుల వినియోగం మరింత పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది. డీడీఎం స్కీం ద్వారా అందే ప్రతీపైసా సద్వినియోగం అయ్యేలా చూడాలి.

# 'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

## భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

### మోడల్ - 1
### పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

**టైప్ 1:** నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

**టైప్ 2:** నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

### టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
**వివరణ:** భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
**వివరణ:** నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
**వివరణ:** ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
**వివరణ:** పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
**వివరణ:** గాయిటర్ మినహా మిగిలినవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
**వివరణ:** బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
**వివరణ:** జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
**వివరణ:** నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
**వివరణ:** గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లేవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

**Competitive Exams Special**

**వివరణ:** ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
**వివరణ:** తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
**వివరణ:** కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
**వివరణ:** లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
**వివరణ:** గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
**వివరణ:** వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
**వివరణ:** థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
**వివరణ:** ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
**వివరణ:** ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
**వివరణ:** గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
**వివరణ:** డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
**వివరణ:** వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
**వివరణ:** నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
**వివరణ:** మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
**వివరణ:** బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
**వివరణ:** నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
**వివరణ:** కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
**వివరణ:** కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
**వివరణ:** ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
**వివరణ:** అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
**వివరణ:** గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతొవన్ డి) ఫారడే
సమాధానం: సి
**వివరణ:** బీతొవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
**వివరణ:** ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
**వివరణ:** గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
**వివరణ:** బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
**వివరణ:** జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
**వివరణ:** బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
**వివరణ:** ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
**వివరణ:** అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
**వివరణ:** మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

## JOBS ఉద్యోగాలు

### సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

**మొత్తం ఖాళీలు: 67**

**ప్రాజెక్ట్ మేనేజర్** **ఖాళీలు:** 2
**అర్హత:** బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
**వయసు:** 50 ఏళ్లు మించరాదు

**ప్రాజెక్ట్ ఇంజనీర్** **ఖాళీలు:** 65
**అర్హత:** బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
**వయసు:** 37 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబరు 23
**దరఖాస్తు ఫీజు:** రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:**సెప్టెంబరు 18
**చిరునామా:** Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
**వెబ్‌సైట్:** http://cdac.in/

### ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు: 66**

**టెక్నికల్ సూపరింటెండెంట్** **ఖాళీలు:** 3
**అర్హత:** డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** 30 ఏళ్లు మించరాదు.

**వర్క్‌షాప్ సూపరింటెండెంట్** **ఖాళీలు:** 1
**అర్హత:** బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 30 ఏళ్లు మించరాదు.

**సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్)** **ఖాళీలు:** 1
**అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
**వయసు:** 30 ఏళ్లు మించరాదు.

**మెడికల్ అటెండెంట్** **ఖాళీలు:** 34
**అర్హత:** 10వ తరగతి
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**లేడీ మెడికల్ అటెండెంట్** **ఖాళీలు:** 15
**అర్హత:** 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**కన్జర్వేషన్ అసిస్టెంట్** **ఖాళీలు:** 2
**అర్హత:** 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు:** 9
**అర్హత:** 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**ఎవల్యూషన్ అసిస్టెంట్** **ఖాళీలు:** 1
**అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:**సెప్టెంబరు 24
**దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ:** అక్టోబరు 4
**వెబ్‌సైట్:** www.sscsr.gov.in

# రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

## భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్
2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి
3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ
6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ
7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ
8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ
9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా
10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ
11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్
12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు
14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి
15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి
17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు
18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు
19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

## జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ
21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు
22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ
